## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:344 | ఆదివారం జులై 19, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# 'స్కైరూట్' హీరోలు..

## రూమ్‌మేట్స్ నుంచి రాకెట్ రూపకల్పన వరకు!



- స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా ప్రయోగం.
- ఇది భారతదేశపు తొలి స్వదేశీ ఆర్బిటల్ క్లాస్ ప్రైవేట్ రాకెట్.
- వ్యవస్థాపకులు ఇద్దరూ ఇస్రోలో శాస్త్రవేత్తలుగా పనిచేశారు.
- ఐఐటీ రోజులలో మొదలైన పరిచయం, ఇస్రోలో రూమ్‌మేట్స్‌గా మారడం వారి వ్యాపార ప్రయాణానికి బాట వేసింది.
- చిన్న, మధ్యస్థాయి ఉపగ్రహాల కోసం రాకెట్ల మార్కెట్‌లో అవకాశాన్ని గుర్తించి సంస్థను స్థాపించారు.

2లో



## శ్రీవారి క్షేత్రంలో కనుమరుగవుతున్న పచ్చదనం.

## నిర్లక్ష్యంతో ఎండిపోతున్న గార్డెన్.




2లో

## ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసేందుకు నిపుణుల కమిటీ

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అధ్యక్షుడిగా, అధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి ప్రణాళిక, తీసుకోవాల్సిన చర్యలను ఈ కమిటీ సిఫార్సు చేయనుంది. మరోవైపు ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

### ఐదుగురు మృతి ఘటనపై

## దిగ్భ్రాంతి

- డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత సంతాపం




2లో

పోలవరం జిల్లా ఏటపాక మండల పరిధిలోని గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి చెందిన ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోలవరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నట్లు చెప్పారు.

## గుడివాడలో 48వ కార్యకర్తల సమావేశం...

## నియోజకవర్గ పార్టీశ్రేణులతో సీఎం చంద్రబాబు సమీక్ష



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.18.

కార్యకర్తలతో ఉత్సాహంగా మాట్లాడి దిశా నిర్దేశం చేసిన సీఎం..
సమావేశం ఆసాంతం చప్పట్లతో హోరెత్తించిన టీడీపీ శ్రేణులు..
నేడు గుడివాడలో వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్... చాలా ఆనందంగా ఉంది - సీఎం
ఇక్కడ పార్టీ శ్రేణుల్లో చక్కటి వెబ్ కనిపిస్తుంది: సీఎం
ఒక నాయకుడి నియోజకవర్గాన్ని చెడగొడితే....మరో నాయకుడు మంచిగా మార్చాడు: సీఎం
తప్పులు చేస్తే 151 సీట్లు 11కి పడ్డాయి... మనం అలా చేయొద్దు:సీఎం
తండ్రి సమానులు చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తా-ఎమ్మెల్యే రాము
సీఎం మెప్పు, ప్రజలు, కార్యకర్తల మన్ననల కోసం నిరంతరం కృషి చేస్తున్నా: ఎమ్మెల్యే రాము
ఎమ్మెల్యే రాముపై... సీఎం ప్రశంసలు
ఫోటోల కోసం ట్యాంకర్లు తిప్పలేదు... రాము అభివృద్ధి చూపించాడు.
డంప్ యార్డ్ ప్రాంతాన్ని 'ఐ లవ్ గుడివాడ'గా మార్చారు.
రాముకు ప్రజలంటే ప్యాషన్... సొంత డబ్బుతో రాజకీయం చేస్తున్నారు.
ఒకప్పటి గుడివాడ - ఇప్పటి గుడివాడకు చాలా మార్పు చూశాను.
గుడివాడలో శాశ్వతంగా టీడీపీ జెండా ఎగురుతుంది.
ఎమ్మెల్యే రామును చూడగానే ఎన్డీఏ శ్రేణులు ఆత్మీయత చూపుతున్నారు.

2లో

## కృష్ణపట్నం పోర్టులో ప్రమాదం..

## సముద్రంలో కలిసిన క్రూడాయిల్



కృష్ణపట్నం: నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టులో ప్రమాదం సంభవించింది. పోర్టు రెండో నంబర్ బెర్త్ వద్ద పైపులైన్ పగలడంతో పెద్ద మొత్తంలో క్రూడాయిల్ సముద్రంలో కలిసిపోయింది. నిర్వహణ లోపమే ఈ ఘటనకు కారణమని ఆరోపణలు వస్తున్నాయి. క్రూడాయిల్ వృథాలో కాంట్రాక్టర్లు, పోర్టు అధికారులు, సిబ్బంది పాత్రపై యాజమాన్యం విచారణ చేపట్టింది.

## భర్తను హత్య చేసిన భార్య..

## ఆరుగురు నిందితుల అరెస్టు




2లో

## లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

### జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ



కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నింపుతున్నాయి

2లో..

## పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

## అథ్లెట్ ప్రవల్లికకు సిఎం రేవంత్ అభినందనలు



చైనాలోని ఒర్డోస్‌లో జరిగిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ -2026లో మహిళల 4-400 మీటర్ల రిలే పోటీలో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆధ్వర్యంలోని గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని నరిమళ్ల ప్రవల్లికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి ప్రవల్లిక ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభినందించిన సిఎం క్రీడలకు తెలంగాణ కేంద్రంగా మారాలని అభినందించారు. ప్రవల్లికకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సంగారెడ్డిలో దారుణం..

### 18 రోజుల పసికందును నేలకేసి కొట్టి చంపిన తండ్రి



జోగిపేట టౌన్: సంగారెడ్డి జిల్లా జోగిపేటలో దారుణం చోటు చేసుకుంది. 18 రోజుల పసికందును నేలకేసి కొట్టి.. కన్నతండ్రే హతమార్చాడు. సీఐ అనిల్ కుమార్ వెల్లడించిన వివరాల మేరకు..

2లో

# సంపాదకీయం

## దళితబహుజన వాదానికి కొత్త పిలుపు




అడకత్తెరలో పోకచెక్క అనే సామెత ఉంది. ముందు నుయ్యి, వెనుక గొయ్యి అనే సామెత కూడా ఉంది. ప్రస్తుతం ఈ సామెతలు అన్వయించే క్లిష్ట సందర్భంలో 'హిందూ దళిత బహుజనులు' ఉన్నారు.

దళిత బహుజన పౌరులందరూ నాస్తికులు కారు. వారికి మతం గురించిన ఆసక్తులు ఉంటాయి. వారు తమ మతాసక్తులు దెబ్బతినకుండా కాపాడుకోవడంలో ఏ తప్పూ లేదు. హిందూ దళిత బహుజనుల ఆసక్తులు రెండు: ఒకటి మతం, రెండు సామాజిక న్యాయం. కానీ హిందూ దళిత బహుజనులు ఈ రెండు ఆసక్తులనూ నెరవేర్చని రెండు భిన్న భావజాలాల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. వాటిల్లో ఒకటి ఆరెస్సెస్ హిందూ భావజాలం, రెండవది లౌకికవాద నాస్తిక దృక్పథం. ఈ రెండు దృక్పథాలు వారిలోని ఒక ఆసక్తిని నెరవేరిస్తే, ఇంకొక ఆసక్తిని నెరవేర్చే పరిస్థితి లేదు.

హింసను ఎదుర్కోవడం పట్ల గాంధీజీ జైనమత దృక్పథాన్ని ఆరెస్సెస్ భావజాలం నిరసిస్తుంది. మతం కంటే దేశానికే అగ్రతాంబూలం ఇస్తుంది. జైన, బౌద్ధ మతాలను భారతీయ మతాలుగా గుర్తిస్తోంది. మెజారిటీ ప్రజలైన హిందూ జాతి సాంస్కృతిక వైభవాన్ని గుర్తించి, వ్యక్తి సచ్ఛీలతకు, దేశభక్తికి పునాదులు వేస్తోంది. కానీ దళిత బహుజనుల సామాజిక న్యాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది. వర్ణధర్మాలను(వృత్తి ధర్మాలను) భగవద్గీత గుణకర్మలతో ముడిపెట్టింది కానీ, పుట్టుకతో (సవతీవసఞ్ఖుతీఎ ్రాతీశీటవంంఅశీఅ) ముడిపెట్టలేదు. ఈ విధంగా భగవద్గీతలో చెప్పినదే ఆధునిక చింతన కూడా! కానీ మధ్యయుగాలలో అమలైన 'సవతీవసఞ్ఖుతీఎ ్రాతీశీటవంంఅశీఅ'ను మాత్రమే ఆరెస్సెస్ స్థిరీకరించే ప్రయత్నం చేస్తోంది. ఇది హిందూ దళిత బహుజనుల సామాజిక న్యాయానికి పెనుప్రమాదం! కాబట్టి హిందూ దళిత బహుజనులు ఆరెస్సెస్ వైపు మొగ్గుచూపడం ఆరోగ్యకరం కాదు. ఆరెస్సెస్‌లోగానీ, దాని అనుబంధ రాజకీయపార్టీ బీజేపీలోగానీ వారిమత, సాంస్కృతిక ఆసక్తులు నెరవేరుతాయి కానీ, సామాజిక న్యాయం సమకూరదు.

ఇక రెండవది, లౌకికవాద నాస్తిక దృక్పథం. నాస్తికత్వం భౌతిక జీవితానికి తప్ప, అలౌకిక అన్వేషణకు ప్రాధాన్యం ఇవ్వదు, ఖండిస్తుంది కూడా. సెక్యులరిస్టులు కానీ, మార్క్సిస్టులు కానీ నాస్తికులైనవారు మతాన్ని అధ్యయనం చేయరు. అవసరం కూడా లేదు అనుకుంటారు. కానీ వీరికి మతం పట్ల గుడ్డి నిరాకరణ మాత్రం ఉంటుంది. ఇక్కడ ఒక ప్రమాదం పొంచివుంది. మతం గురించి తెలియనివాళ్లకు ఆ జాతి సంస్కృతి తెలియదు. సంస్కృతి తెలియనివాళ్లకు ఆ జాతి భావావేశాలూ అర్థం కావు. ఇటువంటి నాస్తిక మేధావుల మధ్య, వారి సంస్థలలో దళిత బహుజనుల మతభావాలు సహజంగానే దెబ్బతింటాయి. ప్రశ్నకు గురవుతాయి. దళిత బహుజనులకు తమ మతం పట్ల, తమ సంస్కృతి పట్ల ఉన్న భావావేశాలు, ఈస్థటిక్స్ నాస్తిక సమూహాల మధ్య సంతృప్తి పొందవు.

ఈ విధంగా తమ సామాజిక న్యాయాన్ని విస్మరించిన ఆరెస్సెస్, బీజేపీ ఒకవైపు; తమ జాతినీ, సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసే నాస్తికవాదం మరొకవైపు-- ఈ రెండూ హిందూ దళిత బహుజనులకు ఆమోదయోగ్యం కాలేవు. ఈ క్రమంలోనే దళిత బహుజనులు ఈ రెండు భిన్నధృవాలకు మధ్యస్థంగా, స్వతంత్రంగా ఆలోచించక తప్పదు. ఆరెస్సెస్ శక్తులకు, నాస్తికవాద శక్తులకు దూరంగా తమ హిందూ దళిత బహుజన అస్తిత్వాన్ని ఆవిష్కరించుకోవాలి. దళిత బహుజనుల్లో కొందరికి హిందూ పదాన్ని జోడించడమే ఇష్టం ఉండదు. అందుకు క్రిస్టియన్, ఇస్లాం మేధావులకు, లౌకికవాదులు, మార్క్సిస్టులకు ఎవరి కారణాలు వారికి ఉన్నాయి. క్రిస్టియన్ మేధావులకు హిందూ దళితుల పట్ల అసహనం ఉండవచ్చు. హిందూ మతం వారిని గుళ్లకు దూరం చేసినా, ఊరి బయటకు తరిమినా ఇంకా ఆ మతాన్నే పట్టుకుని వేలాడుతున్నారని కోపం ఉండవచ్చు. ఈ కోపం సకారణమే. కాబట్టి మనం అర్థం చేసుకోనూవచ్చు. దళితులు, దళిత క్రిస్టియన్లు హిందూమతం పట్ల రియాక్షనరీస్‌గా మారడం సహజమే. అందుకు మనుధర్మ శాస్త్రమే కారణం. దీనిని హిందూ సమాజం బహిష్కరించవలసిందే!

ముస్లింల రియాక్షన్‌కు సామాజిక దౌష్ట్యాలు కారణం కాదు. హిందూమతం పట్ల వారి రియాక్షన్‌కు వారు నమ్మిన ఇస్లాం మతగ్రంథాలే కారణం. ముస్లింలు-- హిందూమతంలోని అస్పృశ్యతను ప్రశ్నిస్తారు. వర్ణధర్మాన్ని ప్రశ్నిస్తారు. మనుధర్మ శాస్త్రాన్ని దండిస్తారు. బ్రాహ్మణాధిక్యతను ఎత్తిచూపుతారు. ఈ విమర్శలన్నిటినీ హిందూ దళిత బహుజనులు ఆహ్వానిస్తారు, ఆమోదిస్తారు కూడా! మైనారిటీ మతాలతో హిందూ దళిత బహుజనులు సహజీవనాన్ని కోరుకుంటారు. సహజీవనానికి అవసరమైన సంస్కరణలను ఆ మతాల నుంచి కూడా ఆశిస్తారు. ముస్లింలు యుద్ధ జిహాద్‌ను ఖండించాలని,

# సంగారెడ్డిలో దారుణం.

మొదటిపేజీ తరువాయి

జోగిపేట పట్టణానికి చెందిన కృష్ణ, గౌరమ్మ దంపతులు.. పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొన్ని రోజులుగా వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇవాళ ఉదయం కూడా తన భార్యతో గొడవపడిన కృష్ణ.. పాలు తాగుతున్న బిడ్డను లాక్కొని.. చిన్నారి చెంపలపై కొట్టాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించింది. కోపోద్రిక్తుడైన కృష్ణ.. చేతిలో ఉన్న పసికందును నేలకేసి కొట్టాడు. గౌరమ్మ గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పసికందును జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# ఐదుగురు మృతి ఘటనపై దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతిచెందిన ఐదుగురి కుటుంబాలకు హోంమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ చర్యలు అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆకాంక్షించారు.

# భర్తను హత్య చేసిన భార్య.. ఆరుగురు నిందితుల అరెస్టు

మొదటిపేజీ తరువాయి

కుప్పం పట్టణం: చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలం మల్లప్ప కొండపై నాలుగు రోజుల క్రితం ఓ మహిళ భర్తను చంపిన కేసులో పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే నెపంతోనే ప్రియుడు గంగాధరతో కలిసి భర్త రమేష్‌ను హాసిని చంపినట్లు డీఎస్పీ పార్థసారథి వెల్లడించారు. ఈ హత్యలో గంగాధరకు సహకరించిన మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ హత్య కేసులో మరో ఇద్దరి పాత్ర ఉన్నట్లు అనుమానం రావడంతో వారి కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న పవన్ అనే నిందితుడిపై ఇప్పటికే పలు కేసులు ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని సూలగిరి పరిధి దేవసానపల్లెకు చెందిన రమేష్ హోసూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. అతనికి కుప్పం నియోజకవర్గం బోయనపల్లెకు చెందిన హాసినితో రెండేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఏడాది వయసున్న మౌలికశ్రీ సంతానం. ఈనెల 13న కుటుంబమంతా బోయనపల్లెకి వచ్చి, ఆ మరునాడు సంగనపల్లెలోని మల్లప్పకొండ మల్లేశ్వరస్వామి ఆలయానికని బైక్‌పై బయల్దేరారు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో హాసిని తల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆలయ సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. మొదట భర్త, పాపతో హాసిని బైక్‌పైన ఆలయానికి వెళ్లినట్లు కనిపించింది. తిరుగు ప్రయాణంలో భర్త తెచ్చిన బైక్‌పైనే మరో ఇద్దరు యువకులతో కలిసి తిరిగి వెళ్తున్నట్లు గుర్తించారు. వాటి ఆధారంగా అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా మల్లప్పకొండ ఘాట్ రోడ్డు సమీపంలో రమేష్ మృతదేహం లభించింది.

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షిత

**-పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**

**"ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ముఖ్య అతిథిగా మంత్రి**

**సింగిల్ విండో విధానం ద్వారా శరవేగంగా పర్యాటక అనుమతులు**

అమరావతి, జులై 18 : భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలోని చాణక్యపురి 'హోటల్ జింజర్' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ ? సశక్త్ భారత్" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సు లో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకరంగ సేవల్లో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎడిటిఓఐ సంస్థకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,400 మందికి పైగా సభ్యులతో విస్తరించిన ఈ జాతీయ నెట్‌వర్క్, భారతీయ పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అరకు లోయ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికం, తీరప్రాంతం (కోస్టల్), పర్యావరణం (ఎకో), బౌద్ధ వారసత్వం, గ్రామీణ సంస్కృతి కలగలిసిన అరుదైన పర్యాటక అనుభూతి ఆంధ్రప్రదేశ్ సొంతమని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి దివ్యక్షేత్రాల నుండి అరకు లోయ అందాలు, గండికోట గ్రాండ్ కాన్యన్, బెలుం గుహల వరకు ఎన్నో అద్భుతాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.పర్యాటక రంగం కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా గ్రామాలు, తీరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల వరకు విస్తరించి మహిళలకు, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, స్థానిక వంటకాలు మరియు చేతివృత్తులకు ప్రాచుర్యం తెస్తుందని మంత్రి దుర్గేష్ నొక్కి చెప్పారు. అమరావతి, నాగార్జునకొండ, తొట్లకొండ, బొజ్జన్నకొండ వంటి బౌద్ధ వారసత్వ ప్రదేశాలతో పాటు విజయవాడ, శ్రీకాళహస్తి క్షేత్రాలను, కోనసీమ గ్రామీణ పర్యాటకాన్ని, మారేడుమిల్లి, కోరింగ వంటి పర్యావరణ పర్యాటక కేంద్రాల ప్రాధాన్యతను మంత్రి వివరించారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కలంకారీ కళలు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, ఉప్పాడ-ధర్మవరం చేనేత వస్త్రాలు మరియు అరకు కాఫీ వంటి విశిష్ట ఉత్పత్తులను టూరిజం ప్యాకేజీలలో భాగం చేయాలని కోరారు. పర్యాటకులు ఏపీని కేవలం చూడటమే కాదు... ఇక్కడి సంస్కృతిని అనుభవించేలా చేయాలన్నారు.పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా, ఎక్కువ ఖర్చు పెట్టేలా సరికొత్త హోమ్‌స్టేలు, ఎకో-లాడ్జ్‌లు, కారవాన్ టూరిజం మరియు అడ్వెంచర్ టూరిజం వంటి మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎడిటిఓఐ జాతీయ అధ్యక్షుడు వేద్ ఖన్నా, సంస్థ ముఖ్య ప్రతినిధులు, దేశంలోని వివిధ రాష్ట్రాల చాప్టర్ల ఛైర్మన్లు, పర్యాటక, హోటల్ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

మొదటిపేజీ తరువాయి

**తెలంగాణలో లూటీ జరుగుతోంది**

**మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది**

**చాయ్ పే చర్చాను మరచిన రాహుల్**

**బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు**

హైదరాబాద్,జూలై18: ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమ

# 'స్కైరూట్' హీరోలు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ అంతరిక్షంలోకి ఉపగ్రహాలను తీసుకెళ్లేందుకు వీలుగా రాకెట్‌ను రూపొందించి చరిత్ర సృష్టించింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1'ను నింగిలోకి పంపించింది. అయితే, ఈ ఘనత సాధించడంలో ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు, సంస్థ వ్యవస్థాపకులైన పవన్ కుమార్ చందన, నాగ భరత్‌లు కీలక పాత్ర పోషించారు. 'స్కైరూట్' పేరుతో అంకుర సంస్థతో తమ ప్రయాణాన్ని మొదలుపెట్టి అనతికాలంలోనే రూ.వేల కోట్ల విలువైన యూనికార్న్ స్థాయికి తీసుకెళ్లారు. తాజాగా రాకెట్ ప్రయోగం విజయవంతంతో అంతరిక్ష ప్రయోగాల్లో తమదైన ముద్ర వేసుకున్నారు.

**రూమ్‌మేట్స్‌గా మొదలై..**

హైదరాబాద్‌లో జన్మించిన పవన్ కుమార్ చందన స్థానికంగానే విద్యాభ్యాసం పూర్తి చేశారు. 2007లో ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ (మెకానికల్ ఇంజినీరింగ్) కోర్సులో చేరారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఇస్రోలో శాస్త్రవేత్తగా ఉద్యోగం సంపాదించారు. అయితే, తనకు చిన్నప్పటి నుంచి సొంతంగా ఒక వ్యాపార సంస్థ స్థాపించాలనే ఆశ ఉండేదట. ఐఐటీలో చేరాక ఆ ఆశ ఇంకా బలపడిందని పవన్ ఓ సందర్భంగా పేర్కొన్నారు. తనలాంటి ఆలోచనా ధోరణే ఉన్న వ్యక్తి (నాగ భరత్ డాక) ఇస్రోలో సహ శాస్త్రవేత్తగా 'రూమ్ మేట్'గా రావటంతో సొంతంగా వ్యాపారవేత్తగా ఎదగాలనే తన కలను నిజం చేసుకొనేందుకు ఓ అవకాశం కలిగిందని చెప్పారు.

**ఇది మొదటి అడుగు మాత్రమే: స్కైరూట్ ఫౌండర్స్‌తో ప్రధాని మోదీ**

"త్రివేంద్రంలోని ఇస్రో క్యాంపస్ ఎంతో బాగుంటుంది. మంచి ఉద్యోగం, మంచి జీతం, ఇక్కడే రిటైరై పోవచ్చు అని తొలినాళ్లలో అనిపించేది. కానీ, వ్యాపారవేత్త కావాలని అంతర్లీనంగా ఉన్న ఆలోచన నెమ్మదిగా బయటకు వచ్చింది. అందుకు నాకు తెలిసిన అంతరిక్ష శాస్త్రమే అవకాశం కల్పించింది" అని పవన్ కుమార్ పేర్కొన్నారు. మరోవైపు, స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ నాగ భరత్ డాక ఐఐటీ మద్రాస్‌లో ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ (ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్) చేసి ఇస్రోలో శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. ఇద్దరూ కొన్నేళ్లపాటు ఇస్రోలో విధులు నిర్వహించారు."ఇస్రో ప్రధానంగా పెద్ద ఉపగ్రహాలు ప్రయోగించడానికి అవసరమైన భారీ రాకెట్లు ఉత్పత్తి చేస్తుంది. చిన్న, మధ్యస్థాయి ఉపగ్రహాలకు అనువైన రాకెట్లను ఉత్పత్తి చేయడం తక్కువ. ఇక్కడే వ్యాపారావకాశం ఉందని గమనించాం" అని పవన్, భరత్‌లు తెలిపారు. ఈ క్రమంలో ముఖేష్ బన్సల్ (మింత్రా వ్యవస్థాపకుడు)ను కలిశామని, ఆయన వెంటనే మూలధనాన్ని సమకూర్చడంతో ఇస్రో ఉద్యోగాన్ని వదిలేసి ఇద్దరం కలిసి స్కైరూట్ ఏరోస్పేస్‌ను ఏర్పాటు చేశామన్నారు.

# గుడివాడలో 48వ కార్యకర్తల సమావేశం...

## నియోజకవర్గ పార్టీశ్రేణులతో సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి



సీఎం చంద్రబాబు కామెంట్స్ ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేస్తే విజయం శాశ్వతం.360 డిగ్రీల్లో ఆలోచించి పనిచేయాలి.2004లో సమన్వయంతో పనిచేసి ఉంటే రాష్ట్రం మరోలా ఉండేది.కార్యకర్తలు అలిగినప్పుడే పార్టీ ఓడిపోయింది.టీడీపీ నాకు అతి పెద్ద కుటుంబం... మీకు అండగా ఉంటా.2024 ఎన్నికల కంటే బెటర్ మెజారిటీ వస్తుంది.వారానికి 3 గంటలు డేటా, నివేదికలు పరిశీలిస్తున్నా.కార్యకర్తల ఇబ్బందులు, ఎమ్మెల్యేల పనితీరుపై నిరంతరం సమీక్ష.క్రమశిక్షణ - సంక్షేమంపై వ్యాఖ్యలుఒక వ్యక్తి తప్పు మొత్తం పార్టీకి చుట్టుకుంటుంది.తప్పు చేస్తే ఎవరైనా ఒకటే... చర్యలు తప్పవు.151కి మించి సీట్లు పెరిగేలా క్రమశిక్షణతో పనిచేద్దాం.వెల్ఫేర్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తాం.2-3 రోజుల్లో మై హెల్త్ యాప్ ప్రారంభిస్తాం.ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ అమలు చేస్తాం.కార్యకర్తలకు అండగా ఉంటాం... వెనుకడుగు వేయం.ఆఫీస్ నుండి కాదు... ఇప్పుడు ఫీల్డ్‌లో ఉంటున్నాం."జై తెలుగుదేశం" నినాదంతో ప్రసంగం ప్రారంభించి..జై కార్యకర్త" నినాదంతో ప్రసంగం ముగించిన సీఎంఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యలు ఈ రోజు గుడివాడ చరిత్రలో గొప్ప రోజు.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు రోజంతా గుడివాడలో ఉన్నారు.గుడివాడలో రెండేళ్లలో చేసిన పనులు గత 20 ఏళ్లలో చేయలేదు.సమావేశంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తతో సీఎం ఫోటో దిగి అభినందించారు.సమావేశ వేదికపై మంత్రులు వాసంశెట్టి శుభాష్, కొల్లు రవీంద్ర, జిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి కూర్చున్నారు.... సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు పండ్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, నియోజకవర్గ పరిధిలోని టిడిపి ముఖ్య నాయకులు, నియోజకవర్గ పరిధిలోని పార్టీ అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవారి క్షేత్రంలో కనుమరుగవుతున్న పచ్చదనం.

మొదటిపేజీ తరువాయి




**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా ప్రతినిధి/జూలై 18.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం, ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి ఒడిలో ప్రశాంతతను అందిస్తుంది. కొండపై ఉన్న ఆలయ గార్డెన్ భక్తులకు ఎంతో ఆహ్లాదాన్ని పంచేది. కానీ, ప్రస్తుతం ఈ గార్డెన్ నిర్వహణ లోపం కారణంగా పచ్చదనాన్ని కోల్పోయి, ఎండిపోయిన మొక్కలతో వెలవెలబోతోంది.ఆలయ ఉద్యానవనం గార్డెన్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నియమించబడిన సిబ్బందిని, అధికారులు వారి అసలు విధులకు కాకుండా ఇతర పనులకు, పైగా వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల గార్డెన్ చూసుకోవాల్సిన వారు లేక, మొక్కలకు సరైన నీరు, పోషణ అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు పచ్చని చెట్లతో కళకళలాడిన గార్డెన్, నేడు నిర్లక్ష్యపు ఛాయలతో దర్శనమిస్తోంది.పవిత్రమైన పుణ్యక్షేత్రంలో పచ్చదనాన్ని కాపాడటం దేవస్థానం బాధ్యత అని భక్తులు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, గార్డెన్ సిబ్బందిని తిరిగి వారి విధుల్లో నియమించాలని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరుతున్నారు. పర్యావరణ పరిరక్షణలో ఆలయ యంత్రాంగం చిత్తశుద్ధితో వ్యవహరించాలని స్థానిక భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లాలలో నెలకొన్న సమస్యలపై ఉమ్మడి జిల్లా సమీక్షలో చర్చించాలి.

**●తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 18, 2026: తెలంగాణ





రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల సమీక్షలో చర్చించి పరిష్కార మార్గాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయ రంగంతో పాటు త్రాగునీరు, వాతావరణం, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో రాబోవు రోజులలో త్రాగునీరు, ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. వరి సాగుకు బదులుగా ఆదాయాన్ని పెంపొందించే ఆరుతడి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఆ దిశగా చేపట్టవలసిన చర్యలపై సమీక్షలో చర్చించాలని తెలిపారు. ప్రజారోగ్య రక్షణలో భాగంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజలకు అందించవలసిన వైద్య సేవలపై సమీక్షించాలని తెలిపారు. రిజర్వాయర్లు నీటి నిల్వ, సమగ్ర సరఫరా అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమగ్ర ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఈ నెల 20న ఉట్నూర్ లోని పి.ఏం.ఆర్.సి. సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా మంత్రి, రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా తాజా ప్రగతి నివేదికలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేసి, పూర్తి సమాచారంతో సమర్పించాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఏర్పడనున్న పరిస్థితులపై సమీక్ష సమావేశంలో చర్చించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవలసిన చర్యలపై కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

**●చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని యూనియన్ నాయకుల పిలుపు..**

దామరచర్ల మండలం.జులై 18.(జనసముద్రం న్యూస్):



భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 20 వ తారికున రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని చైతన్య తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు మరియు కార్మికులు పిలుపునిచ్చారు,ఇట్టి సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న వెల్ఫేర్ బోర్డు కార్డులను కార్మికులకు త్వరగా మంజూరు చేయాలని సిఎస్ఐ విధానాన్ని వెంటనే రద్దు చేసి వెల్ఫేర్ బోర్డులోని క్లెయిమ్ లు అన్నింటిని వెంటనే విడుదల చేసి ముఖ్యంగా చనిపోయిన క్లెయిమ్ లతో పాటు ఇతర క్లెయిమ్ లను ఎల్ఐసి ఏజెంట్లకు అప్పగించవద్దని కోరారు,అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిళ్లను ఇస్తామన్నారని కానీ అప్పుడు ఆ హామీ అమలు కాలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్లతో పాటుగా ఇందిరమ్మ ఇల్లు,ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు,తమ న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు చేపట్టే ధర్నా కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో చైతన్య తాపీ వర్కర్స్ అధ్యక్షులు దేరంగుల దుర్గయ్య,సిఐటియు మండల కార్యదర్శి బైరం దయానంద్,భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పల్లా సుదర్శన్,కార్యదర్శులు నరసింహారావు,కొనుగోటి కాసులు,ఎస్ కే బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళతాం,

**●పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 18, 2026:





ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని, ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున మంజూరు చేసిన స్కూల్ బ్యాగులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మాట్లాడుతూ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 150 మంది విద్యార్థులకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరఫున స్కూల్ బ్యాగులను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో 110 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని, మిగిలిన వారికి పంపిణీ చేస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు క్రింద కూర్చోకుండా విద్యార్థులకు సరిపడా బెంచీలు అందించేందుకు ట్రస్ట్ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ తరపున నీటి సౌకర్యం కల్పించేందుకు బోర్ వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఎంచుకున్న రంగంలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారి శాకంభరీ నవరాత్రులు నాల్గవ రోజుకు చేరికకురుకుల్లా,భేరుండా అలంకరణలు

హనుమకొండ జూలై 18(జనసముద్రం)





వరంగల్ మహానగరంలోని పరమపావన పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు శనివారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో నిత్యాహ్నిక కార్యక్రమాలు ప్రారంభమై, క్షీరాన్న నివేదన, నీరాజనం, మంత్రపుష్పాలతో ముగిశాయి.ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో నాల్గవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దశ మహావిద్యలలోని కాళీ, షోడశీ క్రమాలను అనుసరించి ఉదయం అమ్మవారిని "కురుకుల్లా" రూపంలో, సాయంత్రం "భేరుండా" రూపంలో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానార్చకులు మాట్లాడుతూ, కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని వర్ణంతో మణిమయమైన నౌకపై సంచరిస్తూ సంసార సాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను రక్షించి దరిచేర్చే కరుణామయి స్వరూపమని వివరించారు. భేరుండా మాతను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే భక్తుల పాపాలను శమింపజేసి శుభఫలితాలను ప్రసాదిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీత ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన.

జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 18.



పినపాక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులతో సర్పంచ్ అలివేలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో ప్రహరీ గోడ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పాఠశాల ఆవరణ భద్రతతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ మెరుగుపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిన అనంతరం పాఠశాల భద్రత మరింత బలోపేతం అవుతుందని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రహరీ గోడ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత ఏడాది సైకిల్ పంపిణీ సందర్భంగా విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామిరెడ్డి, వార్డు సభ్యుడు సోంబోయిన చిన్న, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# పోడు భూముల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు తప్పవు: తరుణ్ కుమార్.

జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 18.



పోడు భూముల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు తప్పవని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మెరుపు తరుణ్ కుమార్ హెచ్చరించారు.పినపాక మండలం ,బందగిరినగర్ గ్రామాన్ని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకట్ నారాయణ, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కలివేటి పవన్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమైన వారు పోడు భూములకు సంబంధించిన సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డా. తరుణ్ కుమార్ మాట్లాడుతూ, 2005కు ముందు నుంచి సాగులో ఉన్న సుమారు 100 ఎకరాల పోడు భూములను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుని మొక్కలు నాటారని ఆరోపించారు. 2022లో అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాల కోసం దరఖాస్తు చేసినప్పటికీ, అధికారులు తప్పుడు సమాచారం సేకరించి అర్హులైన ఆదివాసులకు హక్కు పత్రాలు రాకుండా చేశారని విమర్శించారు. ఐటీడీఏ నిర్వహించిన సర్వే నివేదికలను కూడా పట్టించుకోవడం లేదన్నారు.ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసుల భూముల్లో అటవీశాఖ బలవంతంగా గుంతలు తవ్వి మొక్కలు నాటుతోందని ఆరోపించారు. పోడు భూముల జోలికి మళ్లీ వస్తే ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమిస్తారని, కొమరం భీమ్ స్ఫూర్తితో భూములను కాపాడుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆదివాసి సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# సర్ పక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**●జాతియా బిసి కమీషన్ మాజి సభ్యులు ఆచారి.**

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి, చంద్రయన్‌పల్లి తండా, ముర్తుజపల్లి, జంగారెడ్డిపల్లి, సాకిబండ, నుచ్చుగుట్ట తండా వార్డులలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం నిర్వహణను పర్యవేక్షించిన మాజి జాతియా బిసి కమీషన్ సభ్యులు ఆచారి.వారు మాట్లాడుతూ

ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఓటరు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, అవసరమైన పత్రాలు మరియు వివరాలను సమర్పిస్తూ బిల్వో లకు పూర్తి సహకారం అందించాలని, అలాగే ఇసిఐనెట్.అప్లికేషన్ ద్వారా 2002 ఓటరు జాబితాతో పాటు ఓటరు వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలో భాగస్వాములై కృషి చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, జిపివోలు, పంచాయతీ కార్యదర్శులు మరియు బిఎల్ఏ-2లు అందరినీ ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్ దోలి మల్లయ్య నాయక్, మాజీ కౌన్సిలర్ కృష్ణ నాయక్, కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో-కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, జగన్ రెడ్డి, పాపయ్య, ముత్యాలు, నరేందర్ రాథోడ్, సందీప్, సుమన్, రమేష్, పాండు.తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ పోలీస్ సేవా స్ఫూర్తికి ప్రజల ప్రశంసలు.. సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతులు చేసిన అబ్దుల్ రజాక్ మొహమ్మద్ అఖ్తర్





కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూలై 18 జగిత్యాల జిల్లా

మెట్‌పల్లి పట్నంలో విధి నిర్వహణతో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటూ మెట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అబ్దుల్ రజాక్ మొహమ్మద్ అఖ్తర్ ఆదర్శంగా నిలిచారు. మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద లాల్‌బహదూర్ శాస్త్రి చౌరస్తాలో గత కొన్ని రోజులుగా రోడ్డు విరిగి గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఎవరూ పట్టించుకోని పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీస్ అబ్దుల్ రజాక్ మొహమ్మద్ అఖ్తర్ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటూ ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చులతో సిమెంట్, రాళ్లు తెప్పించి ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చించి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. దీంతో వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది.

అబ్దుల్ రజాక్ అఖ్తర్ చేసిన సేవా కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు అభినందిస్తూ ఆయనను ప్రశంసించారు. ప్రజా సమస్యను తన సమస్యగా భావించి స్వచ్ఛందంగా ముందుకొచ్చి పరిష్కరించడం నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని కొనియాడారు.

# ఎస్ఐఆర్ సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించిన ::



**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 18

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లు, ప్రత్యేక అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ సవరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ా×= సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సిన బాధ్యత బిఎల్వోలు, సూపర్వైజర్స్, ఎన్నికల విభాగం సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులపై ఉందని తెలిపారు,

భారత్ ఎన్నికల సంఘం సూచనలతో దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వారి యొక్క ఓటు హక్కు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు,

ఇప్పటికే జిల్లాలో అర్బన్ ఏరియాలలో జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వే కొనసాగుతుందని, ఇందులో మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఐసిడిఎస్, మెప్మా, తదితర విభాగాల నుండి సిబ్బందిని తీసుకొని వేగంగా ఫామ్స్ ను డిజిటలైజేషన్, కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు,

వెనుకబడిన పోలింగ్ బూతులను గుర్తించి విస్తృత ప్రచారం కల్పించాలని, ఏదైనా సమస్యలు ఉంటే హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా ఓటరులు తమ వివరాలను సందేహాలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ రాజేశ్వరి, జిల్లాస్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ముమ్మరంగా అభివృద్ధి పనులు రూ. 3.14 కోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**●క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎంపీ రఘురామి రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ఆదేశం**



జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట.

ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి మరియు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ సంయుక్తంగా దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ. 3 కోట్ల 14 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ, అభివృద్ధి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని, అందుకోసమే విశ్రాంతి లేకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతున్నామని తెలిపారు.

మొదటిగా నారవారిగూడెం కాలనీ, అల్లిగూడెం, ఊట్లపల్లి, మల్లాయగూడెం, అనంతారం, గాండ్లగూడెం, జెట్టివారిగూడెం, కొత్తూరు, మామిళ్ళవారిగూడెం, పాకలగూడెం, అసుపాక గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీసీ (సీసీ ) రోడ్లను వారు ప్రారంభించారు.

అలాగే గుమ్మడివల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి నిర్మించిన వీఓ (వివో ) భవనంతో పాటు సీసీ రోడ్డును ప్రారంభించారు. అసుపాక గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్ వెల్, సీసీ రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అశ్వారావుపేటలో పర్యాటక రంగాన్ని పెంపొందించేలా నిర్మాణంలో ఉన్న కొమరం భీమ్ ఇకోపార్క్ పనులను ప్రజాప్రతినిధులు క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇదే క్రమంలో నూతన పనులకు శ్రీకారం చుడుతూ.. రమణక్కపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి, తోగ్గూడెం గ్రామంలో తాగునీటి సమస్య నివారణకై బోర్ వెల్ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపనలు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తక్షణమే పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిష్కారమయ్యే పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకూడదని, స్థానిక సమస్యలను అధికారులు వెంటనే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నశెట్టి సత్యనారాయణ జూపల్లి ప్రమోద్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మా రాంబాబు , సూరపనేని పణి,కోల లక్ష్మి నారాయణ, ఎమ్మార్వో ,ఎంపీవో రామ కోటి రెడ్డి సర్పంచులు, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంబాలపల్లి లో తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి

**●తల్లిదండ్రుల సమక్షంలో గ్యాస్ పై వంట ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 18 మహబూబాబాద్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి లో ఈరోజు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశము ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిధి దక్షిణామూర్తి మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వము ప్రతి నెల మూడవ శనివారము రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహిస్తుందని విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రతి నెల మూడవ శనివారము తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి హాజరై విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రగతిని తెలుసుకోవాలని, అన్ని వసతులు కలిగి ఉండి ఉత్తమమైన విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చేర్పించాలని వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని, ఉన్నత పదవుల్లో ఉన్న గొప్ప గొప్ప వారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని, కావున అది గమనించి విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని వారికి కావలసిన అన్ని సౌకర్యాలను సమకూర్చింది అని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించడానికి తాను కృషి చేస్తానని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, వ్యాయామ క్రీడా,యోగ, సైన్స్ ల్యాబ్ ఫెసిలిటీస్, డిజిటల్ విధానంలో బోధన, ఒత్తిడి లేని సృజనాత్మక, విలువలతో కూడిన విద్య బోధనను చేస్తున్నామని ఈ విషయాన్ని తెలుసుకోవాలని అందరికీ తెలియజేసి విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో వారిని చేర్పించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేయడం జరిగినది. జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులే కు ప్రభుత్వము అన్ని రకాల వసతులను సౌకర్యాలను కల్పిస్తుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థుల నమోదుకు తన బంధుమిత్రులకు కూడా తెలియజేయాలని అన్నారు, ఎప్పటికప్పుడు విద్యార్థుల యొక్క ప్రగతిని తెలుసుకోవాలని వారికి సూచించారు అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి మరియు జిల్లా సైన్స్ అధికారి అప్పారావు గ్రామ సర్పంచ్ చీకటి వసంత ఉపేందర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ యాకన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూలక్ష్మి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలో గ్యాస్ పై వంట కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించడం జరిగినది. ప్రాథమిక పాఠశాల కంబాలపల్లిలో ఈ సంవత్సరము నూతనంగా పాఠశాలలో నమోదైన 32 మంది విద్యార్థిని విద్యార్థులతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి వారికి అభినందనలు మరియు స్వాగతం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామసహాయం శ్రీధర్ రెడ్డి ఉప్పలయ్య, ఆవునూరి రవి, సోహన్ బి, కాసం శ్రీనివాసరావు, తిరుపతి, సతీష్, కుమార్, వీరభద్రం, పి వెంకటేశ్వర్లు. మహంకాళి వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ప్రశాంత్, జనార్ధన్, సత్యనారాయణ, రేణుక, మోహన్ రావు, ముత్తయ్య, మధు, రాము, ఎల్లయ్య, సతీష్, రవీందర్ రెడ్డి, అశోక్, సుధాకర్, కవిత, నవత, నాగేంద్ర, మమత, వెంకటమ్మ, లావణ్య, జ్యోతి, విజయలక్ష్మి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# 1/70 చట్టంపై జాయింట్ కలెక్టర్‌కు పాటి చంద్రశేఖర్ సూటి ప్రశ్న.

**●"నిబంధనలు మీకే తెలియవా?"**



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 18

అల్లూరి జిల్లా పాడేరు

కొయ్యూరు మండలం, రత్నంపేట గ్రామంలో 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు చేపట్టిన పక్కా గృహాల నిర్మాణాలపై స్థానికుడు పాటి చంద్రశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిబంధనలను పక్కనబెట్టి, అధికార యంత్రాంగం అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతోందని ఆయన మండిపడ్డారు.

రత్నంపేటలో గిరిజనేతర వ్యక్తులు 1/70 చట్టాన్ని అతిక్రమించి చేపట్టిన నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతూ గతంలో నేను 'స్పందన'లో ఎనిమిది సార్లు మీకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆయన మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలపై స్పందించిన అధికార యంత్రాంగం, తొలుత నిర్మాణాలను ఆపాలని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినప్పటికీ, ఆ తర్వాత టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి సూచనల మేరకు యంత్రాంగం వెనక్కి తగ్గిందని ఆయన పేర్కొన్నారు. బోర్డులు పెట్టిన అధికారులే ఇప్పుడు ఆక్రమణలకు సహకరిస్తూ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌ను ఉద్దేశించి పాటి చంద్రశేఖర్ పలు సూటి ప్రశ్నలను సంధించారు. "1/70 చట్టం అంటే ఏంటి, ఇల్లులు కట్టకూడదని మీరు ఎలా చెప్తారు,1/70 చట్టం ప్రూఫ్ మీ దగ్గర ఉందా అని నన్ను ప్రశ్నించారు. ఇప్పటికైనా 1/70 చట్టం అంటే ఏంటో మీకు అర్థమైందా? మీకు కనీసం అవగాహన ఉందా? గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు ఇళ్ల నిర్మాణాలు చేయకూడదని చెప్పడానికి మీ వద్ద స్పష్టమైన నిబంధనలు లేదా ఆధారాలు లేవా?" అని ఆయన నిలదీశారు. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**●దేవరపల్లిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేత.**





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుక్కల శ్రీను మరియు కడలి రాజేంద్ర కుటుంబాలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పరామర్శించారు. శనివారం బాధిత కుటుంబాల నివాసాలకు వెళ్ళిన ఎమ్మెల్యే, వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మరణించడం దేవరపల్లి గ్రామానికి తీరని లోటని, వారి కుటుంబాలకు పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు తమ వంతు సాయంగా రూ. 25,000 మరియు టిడిపి నాయకులు గన్నమని హరికృష్ణ తమ వంతు సాయంగా రూ. 25,000 చొప్పున, ఒక్కో కుటుంబానికి మొత్తం రూ. 50,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తంగెళ్ళ మునేశ్వర రావు, దేవరపల్లి సొసైటీ చైర్మన్ ఉప్పలూరి రామారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు నందిగం శ్రీధర్, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సులో కీసర బీఆర్ఎస్ పార్టీ యువత...



కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :

సరూర్ నగర్ లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన యువ సంగ్రామ సదస్సు కార్యక్రమం లో కీసర కు చెందిన సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డీ,కీసర బీఆర్ఎస్ గ్రామశాఖ ప్రధానకార్యదర్శి రాగుల గణేష్,ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ,యువత ప్రధానకార్యదర్శి రెడ్డబోయిన మహేష్,మరియు బీసిసెల్ అధ్యక్షుడు మంత్రాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20వ తేదీన ప్రజావాణి రద్దు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 18, 2026:

ఉట్నూర్ లోని పి.ఎం.ఆర్.సి. సమావేశ మందిరంలో ఈ నెల 20వ తేదీన జిల్లా స్థాయి అధికారులతో ఉమ్మడి జిల్లా మంత్రి, రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున 20వ తేదీ సోమవారం రోజున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

# సుస్మితకు 5 లక్షల ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే పాయం.



జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూలై 18.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం, వెంకట్రావు పేట గ్రామానికి చెందిన పోతురాజుల సుస్మితకు 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసీ ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి వెంకటరెడ్డి , పొనుగోటి చందర్ రావు , పొనగంటి తిరుమల రావు, మాటూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రెస్సులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

అమంగల్ మున్సిపాలిటీలో కెజిబివి.స్కూల్ లో అమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వ బట్టలు పంపిణి కార్యక్రమం అదే విధంగా చౌదర్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. కార్యక్రమంలో లో పత్య నాయక్, శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , శివలింగం, మాజీ అధ్యక్షులు మానయ్య, జగన్, గుర్రం కేశవులు, కృష్ణ నాయక్, మల్లేష్ నాయక్, ధోని కుమార్ గౌడ్,శివ, కొండల్ రెడ్డి, ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచక్ర యాజమాన్యం కార్మిక వ్యతిరేక వైఖరి విడనాడాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు ధ్వజం
- శ్రీచక్ర కార్మికులు, సిబ్బంది వినతిపత్రం అందజేత

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 18;**

శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం అన్యాయంగా, అక్రమంగా లాక్అవుట్ ప్రకటించి వందలాది మంది కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు.

శనివారం డాక్టర్ కామ్రేడ్ ఎం.ఆదినారాయణ 20వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సందర్భంగా శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు, సిబ్బంది ముప్పాళ్ల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా లాక్అవుట్ ప్రకటించిందని, తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన పోరాటానికి సీపీఐ అండగా నిలవాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన



అనంతరం ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, లాభాలు వచ్చినప్పుడు కార్మికుల శ్రమను వినియోగించుకుని, కష్టకాలం వచ్చిందనే పేరుతో వారిని రోడ్డుపైకి నెట్టివేయడం యాజమాన్యాల నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని విమర్శించారు. లాక్అవుట్ పేరుతో కార్మికుల పొట్టకొట్టే హక్కు ఏ యాజమాన్యానికీ లేదు. కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడితే సీపీఐ సహించదు అని హెచ్చరించారు.

శ్రీచక్ర యాజమాన్యం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు, చట్టబద్ధ హక్కులు, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు.

శ్రీచక్రను నిలబెట్టింది యంత్రాలు కాదు... కార్మికుల చెమట. వారి శ్రమను విస్మరించి సంస్థ మనుగడ సాధ్యం కాదు. కార్మికుల న్యాయమైన హక్కులను కాలరాసే ఏ ప్రయత్నాన్నైనా సీపీఐ తీవ్రంగా ప్రతిఘటిస్తుంది" అని ముప్పాళ్ల నాగేశ్వరరావు హెచ్చరించారు.

కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని యాజమాన్యంతో చర్చలు జరిపి లాక్అవుట్‌ను ఎత్తివేయాలని, కార్మికుల ఉపాధిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను వివరించి, న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు వేముల వెంకటరెడ్డి, సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, సూరె హనుమంతరావు, వెంకట్రావు, గిరిజన సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్, కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చెస్ డే సందర్భంగా నేడు జరుగనున్న చదరంగం పోటీలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 18;**




వాసవిక్లబ్ మాచర్ల చెన్నకేశవ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ చెస్ డే సందర్భంగా మాచర్ల పట్టణంలోని శ్రీ కోదండరామాలయంలో నేడు అనగా ఆదివారం ఉదయం 9గం.లకు చదరంగం పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన ఫస్ట్ ప్లేస్ వారికి 2,000 రూ.ల ట్రోఫీ, సెకండ్ ప్లేస్ వారికి 1500 ట్రోఫీ, థర్డ్ ప్లేస్ వారికి 1000 ట్రోఫీ, ఫోర్త్, ఫిఫ్త్ ప్లేస్ వారికి 500 రూ.ల ట్రోఫీ అందించబడును అని అధ్యక్షులు వియన్. చుండూరు సత్యనారాయణ, కార్యదర్శి విఎన్. బచ్చు రాజ్ కుమార్, కోశాధికారి విఎన్. బత్తుల వీర బ్రహ్మం, వైస్ గవర్నర్ విఎన్. మేడం నాగేశ్వరరావు, రీజియన్ ఛైర్మన్ విఎన్. ఓరుగంటి చెన్నకేశవరావు తెలియజేశారు. ఎంట్రీ కొరకు, మరిన్ని వివరాలకు.. కె.కిరణ్ : 9390059759, 9390359759 నెంబర్ లలో సంప్రదించగలరు.

# గుడివాడలో సీఎం చంద్రబాబు పర్యటన... స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రజావేదిక విజయవంతం

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జూలై.18.**

- ఏఎన్ఆర్ హెలిప్యాడ్‌లో సీఎంకు మంత్రులు నారాయణ, సుభాష్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే రాము ఘన స్వాగతం
- ఎన్టీఆర్ స్టేడియంలో హర్షధ్వానాల మధ్య సీఎం చంద్రబాబుకు ప్రజల జైజైలు
- వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ తిలకించిన సీఎం చంద్రబాబు
- స్వర్ణ పంచాయతీ ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్లకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందజేత
- గుడివాడ ఆర్టీసీ బస్టాండ్‌కు అన్నే దంపతులు 3 కోట్ల విరాళం... సీఎంకు చెక్కు అందజేత
- గుడివాడ సభ విజయవంతానికి కీలకంగా వ్యవహరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



- వేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలు, పారిశుధ్య కార్మికులతో కలిసి కూర్చున్న సీఎం చంద్రబాబు

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం గుడివాడలో పర్యటించారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ప్రజావేదిక సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఉదయం ఏఎన్ఆర్ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకున్న సీఎంకు మంత్రులు నారాయణ, సుభాష్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఘన స్వాగతం పలికారు. వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, బోడే ప్రసాద్, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు విరంకి గురుమూర్తి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరావు, జిల్లా ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ కూటమి నాయకులు సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు.హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన ఎన్టీఆర్ స్టేడియంలోని ప్రజా వేదికకు చేరుకున్న సీఎంకు ప్రజానికం జైజైలతో స్వాగతం పలికారు. స్టేడియం ప్రాంగణమంతా హర్షధ్వానాలు మార్మోగాయి.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం అమృత్ 2.0 శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆన్ లైన్ వర్కర్స్ మానిటరింగ్ సిస్టమ్, జి.ఎం.సీలు ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ, మెప్మా స్టాల్స్‌ను తిలకించారు. ప్రదర్శనలో ఏర్పాటుచేసిన వేనిగండ్ల లక్ష్మీ ప్రసన్న సోలార్ యూనిట్ ప్రాసెసింగ్ స్టాల్ ఉత్పత్తులు పరిశీలించి అభినందించారు.స్వర్ణ పంచాయతీ ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్లకు స్వచ్ఛ అవార్డులు అందజేశారు. ఆపరేషన్ క్లిన్ స్వీప్‌పై ముద్రించిన కాఫీ టేబుల్ బుక్‌ను కూడా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లను, వివిధ పురపాలక సంఘాల్లో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు, నెల్లూరు, గుంటూరు కార్పొరేషన్ల పరిధిలో 126 కాలుష్య రహిత ఈ-ఆటోలను వర్చువల్‌గా ప్రారంభించారు. 8 పురపాలక సంఘాల ప్రజలు, నాయకులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం, ప్లాంట్ల ద్వారా కలిగే ప్రయోజనాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.వేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలు, పారిశుధ్య కార్మికులతో కలిసి కూర్చున్న సీఎం, భారీగా హాజరైన ప్రజానీకానికి అభివాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కీలకంగా వ్యవహరించారు. సీఎం పర్యటన విజయవంతానికి ఏర్పాట్లు చేయడంతో పాటు, ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి అన్నే నరసింహారావు, పుష్ప లీలావతి దంపతులు 3 కోట్ల విరాళ చెక్కును సీఎంకు అందజేశారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కూడా వారు 3 కోట్లు విరాళం ఇచ్చారు.అమరావతి రాజధాని నిర్మాణానికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మనుమడు నిర్వాన్ గణేష్ తన కిడ్డీ పార్టీ నిధులు సీఎం కి ఇవ్వగా కోడలు సాయి శ్వేతా రెండు బంగారు గాజులను విరాళంగా అందించారు. దాత అన్నే దంపతులు, ఎలవర్తి కుటుంబ సభ్యుల స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని సీఎం చంద్రబాబు సభ ముఖంగా పిలుపునిచ్చారు.మున్సిపల్ కార్మికులకు స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలను ఆయన అందించారు.కలెక్టర్ బాలాజీ, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నారా చంద్రబాబు నాయుడు కి, నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 18;**



నవులూరి శివారెడ్డి, అమరావతి పార్టీ మాచర్ల,సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

గుంటూరు పట్టణంలో ఓ మహిళను వివస్త్రను చేసి దాడి కి పాల్పడిన వ్యక్తి ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కి అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో కానీ, తెలుగుదేశం పార్టీలో కానీ మహిళల గౌరవం విషయం లో ఎలాంటి రాజీ ఉండదన్న విషయం ఇక్కడ రుజువైందని, తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం ముందు బాధ్యత వహించాల్సిందే అన్న విషయం కళ్ళారా చూశామని చెప్పారు. గుంటూరు ఘటనలో బాధితులకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ వారి వెంటే నిలబడుతుందని చెప్పటం ఆ పార్టీ విజ్ఞతకు నిదర్శనం అని శివారెడ్డి అన్నారు.

## శ్రీ సిటీలో మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే విజయ శ్రీ ఘన స్వాగతం



**నెల్లూరు, జులై 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు శ్రీ సిటీలో ని హెలిప్యాడ్ వద్ద పుష్పం అందించి ఘన స్వాగతం పలికారు. శనివారం శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగశాల నుండి రాకెట్ ప్రయోగం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, పార్టీ నేతలు ఆయనకు సులూరుపేట లోని హోలీ క్రాస్ సెంటర్ వద్ద శ్రీహరికోటకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, అభిమానులు పేట ప్రజలు మంత్రి నారా లోకేష్ ను చూసేందుకు శ్రీహరికోట మార్గంలో బారులు తీరారు.

## లక్ష్మీ నరసమ్మ, ప్రతిమ తల్లి కూతుర్ల పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం భారీ కేక్ కటింగ్

- జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ప్రాంగణంలో

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూలై 18**

రైల్వేకోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం చిల్లావాండ్ల పల్లె గ్రామ వాస్తవ్యులు

కాకులూరు సుబ్బరాయుడు కాకులూరు వెంకటసుబ్బమ్మ దంపతుల ముద్దుల కుమార్తె లక్ష్మీనరసమ్మ మరియు మనవరాలు ప్రతిమ



తల్లి కూతుర్లు, తల్లి లక్ష్మీనరసమ్మ కుమార్తె ప్రతిమ ల పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశి నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు లక్ష్మీనరసమ్మ, ప్రతిమ తల్లి కూతుర్ల పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భారీ కేక్ కటింగ్ చేసి చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు పంచిపెట్టి అనంతరం అద్భుత ప్రత్యేక అన్నదానం జరిపించినారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలోని వృద్ధపురుషులకు వృద్ధ మహిళలకు దివ్యాంగులకు బాల బాలికలకు ప్రత్యేకంగా వడ్డించి గొప్ప మానవత్వం చాటుకోనున్నారు

జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం బృందం ప్రతిమ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా వారి కుటుంబ సభ్యులను ఘనస్వాగతంతో ఆహ్వానించారు

## కొండమోడు అంగన్వాడి సెంటర్లో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్




**( జన సముద్రం )(నాయక్)( రాజుపాలెం)**

మండలం కొండమోడు అంగన్వాడి కేంద్రంనందు పైఅధికారుల రోనంకి గోపాలకృష్ణ ఆయుష్ డైరెక్టర్ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం యోగా శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది మరియు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు వాతవ్యాధులకు మొదలగు వ్యాధులకు ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ఏలాంటి మొండి వ్యాధులకు కూడా ఉచితంగా కోట నెమలిపురి గ్రామంలో వైద్య చికిత్సలు అందించబడుతున్నాయని అక్కడికి వచ్చి వినియోగించుకోవాలని తెలియపరిచి ప్రాణయామము ధ్యానము యోగా ప్రాముఖ్యత తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ షేక్ మీరబి . అంకాలమ్మ ఆయా గ్రామ పెద్దలు షేక్ సైదాబీ మస్తాన్ పద్మావతి నారాయణమ్మ వెంకాయమ్మ రసూల్ బి ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ని పరామర్శించిన గడ్డ మునుగు రవికుమార్

- ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎక్స్ జెడ్పిటిసి ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డ్ నెంబర్ గడ్డమణుగూ రవికుమార్

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**



ఈరోజు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ నానమ్మ స్వర్గస్తులు అయిన సందర్భంలో కుటుంబ సభ్యులు పరామర్శించిన జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి మరియు జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్ ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు నంబర్ ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు హైదరాబాదు నుండి స్వగృహమునందు కలవడం జరిగినది కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచినారు

# “సూపర్ ఎల్ నినో” ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధం

## ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో రంగం సిద్ధం
## మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

వాతావరణ మార్పుల కారణంగా నిపుణులు హెచ్చరిస్తున్న “సూపర్ ఎల్ నినో” పరిస్థితులు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.
హైదరాబాద్‌లోని హోటల్ అవాసాలో “సింపోజియం” సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వాతావరణ మార్పులు (జశ్రీఱఎఛ్వ జష్ట్రఱఅస్త్రవ) అంశంపై సదస్సులో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోందన్నారు.
గతంలో నమోదైన వర్షపాతం నమూనాల ఆధారంగా ఇకపై జలవనరుల ప్రణాళికలు రూపొందించడం సాధ్యం కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి నిర్వహణలో కొత్త వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర సంవత్సరాల పాటు రాష్ట్రానికి అనుకూలమైన వర్షపాతం నమోదై రిజర్వాయర్లు సమృద్ధిగా నిండాయని, సాగు, తాగునీటి అవసరాలు సాఫీగా నెరవేరాయని తెలిపారు.
అయితే ప్రస్తుత వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని పేర్కొన్నారు.
నిపుణులు సూచిస్తున్న “సూపర్ ఎల్ నినో” పరిస్థితులను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు.
వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.
ముందస్తు నీటి నిర్వహణపై దృష్టి
వర్షాభావం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే పరిస్థితులను అంచనా వేసి చర్యలు తీసుకునే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి తెలిపారు.
నీటిపారుదల, వ్యవసాయం, తాగునీరు, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నాయని చెప్పారు.
రిజర్వాయర్ల నిర్వహణలో రియల్‌టైమ్ డేటా వినియోగం, శాస్త్రీయ నిర్ణయాలు, శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.
పాలనకు ఇదే అసలైన పరీక్ష
వాతావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితుల నుంచి రైతులను రక్షించగలగడమే ప్రభుత్వాల అసలైన పరీక్ష అని మంత్రి పేర్కొన్నారు.
వాతావరణ మార్పులు జలవనరులపై ప్రభావం చూపుతాయా లేదా అన్నది ప్రశ్న కాదని, ఆ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థలు ఎంత వేగంగా మారుతున్నాయన్నదే అసలు సవాలని వ్యాఖ్యానించారు.
తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు నీరే పునాది
నీటిని కేవలం పంపిణీ చేసే వనరుగా కాకుండా, ఆహార భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా చూడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
నీటి నిర్వహణలో లోపాలు ఏర్పడితే వ్యవసాయం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.
హైదరాబాద్‌కు దీర్ఘకాలిక తాగునీటి భద్రత
హైదరాబాద్ నగరానికి గోదావరి, కృష్ణా నదుల నుంచి తాగునీటిని అందించే దీర్ఘకాలిక ప్రణాళికలను గత ప్రభుత్వాలు అమలు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని మరింత బలోపేతం చేస్తోందన్నారు.
అయితే భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.
ఒకప్పుడు 50 నుంచి 100 అడుగుల లోతులో లభించిన భూగర్భ జలం, ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో వెయ్యి అడుగుల లోతుకు చేరుకుందని చెప్పారు.
వర్షపు నీటిని భూగర్భంలోకి చేరేలా భారీ స్థాయిలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు.
పట్టణాల్లో పెరుగుతున్న కాంక్రీటీకరణ వల్ల భూగర్భ జలాల పునరుద్ధరణ తగ్గిపోవడంతో వర్షపు నీటి సంరక్షణ అత్యవసరమైందన్నారు.
హైదరాబాద్‌లో చెరువులు, నీటి వనరులు, సహజ కాలువలను పరిరక్షించేందుకు ప్రత్యేకంగా హైడ్రా (న్ణ=ూ) వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.
గతంలో జరిగిన ఆక్రమణల వల్ల నగరంలో వరద ముప్పు పెరిగిందని, ప్రస్తుతం చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, సహజ డ్రైనేజీ వ్యవస్థల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ పంపిణీ వ్యవస్థను అత్యాధునిక సాంకేతికతతో మరింత బలోపేతం చేయాలి -- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క






హైదరాబాద్‌లోని టీజీఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో టీజీఎస్‌పీడీసీఎల్ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీడర్--డీటీఆర్--వినియోగదారుల మ్యాపింగ్‌ను నిర్ణీత గడువులో పూర్తి చేసి ఎనర్జీ ఆడిట్‌ను పటిష్ఠంగా అమలు చేయాలని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిడ్జిల్ మోడల్ సబ్‌స్టేషన్ తరహాలో అన్ని సబ్‌స్టేషన్లను ఆధునీకరించాలని, అవసరమైన చోట ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పవర్ అంబులెన్స్ సేవలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును అభినందిస్తూ విద్యుత్ భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ సంస్థలో అమలు చేస్తున్న ూ×, ఎనర్జీ ఆడిట్, ూజూణూ, ఖీమీ, ూవీ=, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి ఆధునిక సాంకేతిక కార్యక్రమాలను వివరించారు. 2025--26లో విద్యుత్ బ్రేక్‌డౌన్లు, అంతరాయాల వ్యవధి గణనీయంగా తగ్గినట్లు తెలిపారుఈ సమీక్ష సమావేశంలో టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీజీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, చక్రపాణి, కృష్ణ రెడ్డి, సింగరేణి, జెన్‌కో, డిస్కంల ఉన్నతాధికారులు, టీజీఎస్‌పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# శుద్ధి చేసిన తర్వాతే ఫిల్టర్ హౌస్ ద్వారా నీటి విడుదల



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 18**
విజయపురిసౌత్: సాగర్ కృష్ణా జలాశయం నుంచి ఫిల్టర్ హౌస్ ద్వారా విజయపురిసౌత్ కాలనీ కి విడుదల చేసే తాగునీటిని నిరంతరం శుద్ధి చేసిన తర్వాతే విడుదల చేస్తున్నామని సాగర్ ప్రాజెక్ట్ కాలనీ డి ఈ స్వరూపరాణి,జే ఈ హిమబిందు అన్నారు.శనివారం ఫిల్టర్ హౌస్ ద్వారా కాలనీ కి విడుదల అవుతున్న తాగునీటి ట్యాంక్ లను పరిశీలించారు.ట్యాంక్ లకు వెళ్లే నీటిలో బ్లీచింగ్ కలుపుతున్నామని చెప్పారు.ప్రస్తుత తాగునీటి మోటార్ తో పాటుగా మరో రెండు మోటర్లను ఫిల్టర్ హౌస్ లో సిద్ధంగా ఉంచుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది అబ్దుల్లా, గొల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పల్నాడులో రుణమేళా అగ్రవర్ణాల కోసమే : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటా సుబ్బు మాదిగ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై18;**



పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో జరిగిన రుణమేళా కార్యక్రమం కేవలం కూటమిలోని అగ్రకుల భూస్వాములు, పెత్తందార్ల కోసమేనని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిరాష్ట్ర అధికార ప్రతినిధి కోటా సుబ్బు మాదిగ ఆరోపించారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం దళితులను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఎస్సీ, ఎస్టీల రుణాలను గాలికి వదిలేసిన పరిస్థితి నెలకొందని ఆయన మండిపడ్డారు. పల్నాడు జిల్లా ప్రజలకు రూ. 3,000 కోట్లు పంపిణీ చేస్తున్నామని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావిస్తూ ఆ మూడు వేల కోట్లలో దళితుల వాటా ఎంతో ప్రభుత్వం వెంటనే లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశాలను అగ్రవర్ణాలకే పరిమితం చేస్తున్నారా లేక దళితులకు కూడా భాగస్వామ్యం కల్పిస్తున్నారా అనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని సుబ్బు మాదిగ నిలదీశారు.

# కొయ్యూరులో నాలుగవ రోజుకు చేరిన నిరసన

## న్యాయం కోసం అక్క చెల్లెలు ఎదురుచూపు...
## ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుస్తారా లేదా..
## బాధితులకు పూర్తి న్యాయం జరిగేది ఎప్పుడు...

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూలై 18**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో ఇంకా న్యాయం కోసం అక్క చెల్లెలు చేస్తున్న నిరసన శనివారం నాలుగవ రోజుకు చేరుకుంది. అయినా సరే ఇప్పటివరకు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు అయితే శనివారం టీడీపీ నాయకులు ఎం.వి.వి. ప్రసాద్ , మాజీ జెడ్పీటీసీ. గాడి శ్రీరామ్మూర్తి, మండల ప్రెసిడెంట్ శ్రీ కాకూరు చందర్రావు. శ్రీ దుచ్చరి చిట్టిబాబు. రాజేంద్రపాలెం సర్పంచ్ శ్రీ పీఠ సింహాచలం మరియు టిడిపి సీనియర్ నాయకుడు బకీర్ ఖాన్ బాధితులను పరామర్శించారు.అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్న వారు, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని పై అధికారులను డిమాండ్ చేశారు అయితే బాధితులకు న్యాయం జరుగుతుందా లేదా అనేది చూడాలి..

# వైసీపీ జడ్పిటిసి అంబా బత్తిన రమాదేవి,కుటుంబం

## వైసిపి నుంచి మంత్రి సమక్షంలో టీడీపీలో చేరిక



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 18**



లక్కిరెడ్డిపల్లి జడ్పిటిసి (వైసిపి) మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య దపైపల్లె గ్రామానికి చెందిన మరి కొంతమంది వైసీపీ నాయకులు 100 కుటుంబాలు వైసీపీని వీడి రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో శనివారం టిడిపి కండువా కప్పుకొని టీడీపీ తీర్థం పుచుకొన్నారు ఈ సందర్భంగా జెడ్పిటిసి రమాదేవి మాట్లాడుతూ వైసీపీలో సరైన గౌరవం లేదని దీనికి తోడు టిడిపి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాడని అభివృద్ధి కార్యక్రమాలు చూసి వైసిపి ని వీడి టిడిపిలోకి చేరామని అంబా బత్తిన రమాదేవి, రెడ్డెయ్య పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో

# గుండెపోటు తో వ్యక్తి మృతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, జూలై 18;**



గుండె పోటు తో వ్యక్తి మృతి చెందిన సంఘటన పల్నాడు జిల్లా ఈపూరు మండలం లోని ఏనుగుపాలెం గ్రామానికి చెందిన బేతంచర్ల ఆదినారాయణ (42) అకస్మాత్తుగా గుండె పోటు రావటం తో ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయారు. ఈ సంఘటన తో ఆ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# రైతులు సబ్సిడీ వేరుశనగ కాయలను వినియోగించుకోవాలి

## డా. ఎస్ఎండి షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జూలై 18**



లక్కిరెడ్డిపల్లి మండలశీ కోణంపేట కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో శని వారం రైతులకు సబ్సిడీ వేరుశెనగ కాయలు వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ డా. ఎస్ఎండి షఫీ నాయక్ హాజరై, రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా చైర్మన్ డా. ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నెత్రు త్వశీలో , రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతులు సాగులో ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలను అందజేస్తుందని తెలిపారు. “కూటమి ప్రభుత్వం ఎప్పటికీ రైతుల పక్షమే” అని ఆయన ఉద్ఘాటించారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, మంచి దిగుబడులు సాధించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో కోణం పేట ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి మెంబర్ వెంకటరామరాజు, ఖాదర్ బాషా,రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీలేఖ , మరియు రైతులులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఈరోజు అదనపు సిడిపిఓ రెడ్డి రవణమ్మ మేడం మరియు సూపర్వైజర్ డి గంగాదేవి అంగనవాడి కేంద్రాలకు సందర్శించడమైనది

**జనసముద్రం న్యూస్ అమడగూరు 18/07/2026**



కొట్టువారి పల్లి ,జౌకళ ,కొత్తపేట, తుమ్మల, మలకవారిపల్లి, ఏ డబ్ల్యుసి కేంద్రాలలో పరిశీలించడమైనది అలాగే అంగన్వాడి కేంద్రాలు పరిశు భ్రత పిల్లల భోజనము నాణ్యత మరియు నవ చైతన్య యాప్ లో ఏ డబ్ల్యు డబ్ల్యు చేసిన ఒకటి నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు వివరాలు మరియు గృహ సందర్శనాలు తల్లుల సమావేశాలు నిర్వహించడమైనది ఎక్కడైతే ఏడబ్ల్యు సి లకు టాయిలెట్స్ తవ్వి అట్లాంటి వాటిని మార్పించడమైనది కొత్తపేటలో పిల్లలు భోజనాలు ఎలక్ట్రికల్ స్టవ్ మీద వండిన భోజనము పరిశీలించడమైనది మలకవారి పల్లి ఏ డబ్ల్యూ సి నందు తల్లుల సమావేశం నిర్వహించడమైనది తల్లులకు పిల్లలకు ఆరోగ్య సలహాలు సంప్రదింపులు జరిగినది అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించడమైనది పాజిటివ్ పర్ఫెక్షన్ గురించి గర్భవతులకు బాలింతలకు తల్లులతో మాట్లాడడం జరిగింది

# శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 18;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం మహా అన్నదానం కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం దాతలుగా కోట. తేజస్ ఆరవ్ రామ్ నామకరణం సందర్భంగా అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు కోట మహేష్ బాబు ధర్మపత్ని తల్లం లక్ష్మీ రమ్య గాజువారిపల్లె, మిత్తింటి రామారావు ధర్మపత్ని అనసూర్య కారంపూడి వాస్తవ్యులు ఇరువురి దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, కోట మహేష్ మాట్లాడుతూ.. ఒక మనిషి ఆకలి తీర్చటం గొప్ప సంకల్పం అని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఇటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించి ముందుకు నడిపించాలని కొనియాడారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరి వాణి, ఊటుకూరి వెంకాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వరాహావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథస్వామి



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం లో ఉన్న సంతానగోపాల శ్రీ జగన్నాథస్వామి ఆలయంలో రథోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు శనివారం స్వామి వారు అత్యంత విశేషమైన 'వరాహావతారం'లో భక్తులకు కనువిందు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారు సుభద్ర, బలభద్ర సమేతంగా కొలువుదీరారు. శంఖు, చక్రాలను ధరించి, అభయహస్తంతో భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి వారి దివ్య రూపాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. లక్ష్మీపురం ఆలయ మండపంలో రథోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ స్వామి వారికి ఒక ప్రత్యేక అలంకారాన్ని చేస్తున్నారు.

రోజురోజుకూ మారుతున్న జగన్నాథుడి ఈ దివ్య అలంకారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

ఈ వైభవాన్ని తిలకించేందుకు ద్వారకాతిరుమల పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎర్రమందారం కామ్రేడ్ రంగప్ప



**కుందుర్పి జులై, 18, జన సముద్రం న్యూస్ :**

కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ రంగప్ప భౌతికకాయానికి సీపీఐ నాయకులు పార్టీ అరుణ పతాకాన్ని కప్పి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాలు, కార్మికులు, రైతుల సంక్షేమం కోసంఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం నిర్వహించిన నివాళి కార్యక్రమంలో సీపీఐ నాయకులు మధు, బొమ్మన్న, శ్రీనివాసులు, శ్యామియల్, వై. గోపాల్, పి. కృష్ణప్ప, తూముకుంట రవి తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. రంగప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రేడ్ రంగప్ప ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.18.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకుశనివారంభక్తజనంతండోపతండాలు గా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# జన సైనికులం అంతా ఒకటే



**- బుచ్చిరెడ్డిపాలెం జనసేన లో విభేదాలు లేవు**
**- పవన్ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లే వారు ఎవరైనా జనసైనికుడే**
**- జనసేన నేత చిరమణ సురేష్.**

**నెల్లూరు, జులై 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

జనసేన పార్టీ ఆశయాలు పవన్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రతి ఒక్కరూ జనసైనికుడేనని నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం జనసేన నేత చిరమణ సురేష్ స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాలెం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో పాత కొత్త జనసేన నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం లో కొంతమంది పాతా కొత్త అనే అపోహలు జనసేన పార్టీలో లేవనెత్తుతున్నారని అలాంటివి వారి మధ్య లేవని స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువెళ్తే పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేరివేయాలంటే తమను సంప్రదించాలని వారి సహకారం ఉంటుందని వారు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకొని త్వరగా ప్రజా క్షేత్రంలోకి రావాలని వారు ఆకాంక్షించారు.

అదేవిధంగా పార్టీ బలోపేతానికి ఆయన కోలుకోవాలని ఈనెల 21వ తేదీన బుచ్చిరెడ్డిపాలెం నుండి జొన్నవాడ దేవస్థానం వరకు ఏపీ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ నియోజకవర్గ స్థాయి నేతల సహకారంతో జనసైనికులు వీర మహిళలతో కలిసి మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని వెల్లడించారు. జనసైనికులు పవన్ సిద్ధాంతాలు నచ్చిన ప్రతి ఒక్కరు అపోహలు వీడి పార్టీ బలోపేతానికి పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

# ఆర్ఓఎఫ్ఆర్ రుణాలను రైతులకు మంజూరు చేయాలి:
# టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జబ్బార్ నాయక్



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 18**

విజయపురిసౌత్: ఆర్ఓఎఫ్ఆర్ రుణాలను అర్హులైన గిరిజన రైతులకు వెంటనే మంజూరు చేయాలని పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు సభావత్ జబ్బార్ నాయక్ అన్నారు. విజయపురిసౌత్ లో ఆయన శనివారం మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ( ఆర్ఓఎఫ్ఆర్ ) కింద భూ హక్కుల పట్టాలు పొందిన గిరిజన రైతులకు వ్యవసాయ పెట్టుబడి అవసరాల కోసం బ్యాంకుల ద్వారా పంట రుణాలు మంజూరు చేసే కార్యక్రమాన్ని తలపెట్టడం హర్షణీయం అన్నారు. సీఎం చంద్రబాబు గిరిజన ప్రజల పక్షపాతిగా నిలుస్తున్నారని కొనియాడారు. మాచర్ల ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు,ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గిరిజన తండాల అబివృద్దే ద్వేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

# కొయ్యూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ 19వ వర్ధంతి నిర్వహణ



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 18**

అల్లూరి జిల్లా కొయ్యూరు చింతపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు, దివంగత శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ 19వ వర్ధంతి సందర్భంగా కొయ్యూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,**

ఎం.వి.వి. సత్యనారాయణప్రజా సంక్షేమమే ధ్యేయంగా, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, చింతపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దివంగత ఎం.వి.వి. సత్యనారాయణ కుమారుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ శ్రీ ఎం.వి.వి. ప్రసాద్, కొయ్యూరు మండలం మాజీ జెడ్పీటీసీ శ్రీ గాడి శ్రీరామమూర్తి, తెలుగుదేశం పార్టీ కొయ్యూరు మండల అధ్యక్షులు శ్రీ కాకూరి చంద్రరావు, మాజీ మండల అధ్యక్షులు శ్రీ ఖాన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీ దుశ్చరి చిట్టిబాబు, కొయ్యూరు మాజీ సర్పంచ్, రాజేంద్రపాలెం మాజీ సర్పంచ్, మండల, గ్రామస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.


అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి, దివంగత నాయకుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆయనకు అందించే గొప్ప నివాళి అని పేర్కొన్నారు.

కార్యక్రమం చివరలో ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా స్వర్ణాంధ్రబి స్వచ్ఛాంధ్ర









**నెల్లూరు, జులై 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో డోర్ టు డోర్ చెత్త సేకరణకు నూతనంగా మంజూరైన 101 ఎలక్ట్రిక్ ఆటోలను గుడివాడ నుంచి వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెల్లూరు గాంధీబొమ్మ వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్రబిస్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగర మేయర్ సుజాత, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్,తహసీన్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలక్ట్రిక్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు.

# మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత అడుగడుగునా
# పోలీసుల నిఘ సి ఐ. కరుణాకర్ ఉక్కు పాదం




**జులై 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రభుత్వం నిషేధించిన ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ రూ.27,500/- విలువైన ఈ-సిగరెట్లు స్వాధీనం

ఈరోజు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకుంట చెరువు ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ నిషేధిత ఈ-సిగరెట్లను విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి శ్రీ పురుషోత్తం రెడ్డి గారి సూచనలతో జగిత్యాల జిల్లా జజూ పోలీస్ టీం మరియు జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ గారు పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని, ఇద్దరు పంచుల సమక్షంలో తనిఖీలు నిర్వహించారు.

తనిఖీల సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

1. మహమ్మద్ అబ్దుల్ వహీద్ జమీల్, తండ్రి జలీల్, వయసు 55 ఇయర్స్ నివాసం: పురానిపేట, జగిత్యాల.
2. మహమ్మద్ ఫహద్, తండ్రి ఖాదర్, వయస్సు 26 సంవత్సరాలు, నివాసం: ఇస్లాంపూర్, జగిత్యాల.

వారి వద్ద ప్రభుత్వం నిషేధించిన ఈ-సిగరెట్ బాక్సులు లభించగా, వాటిని విక్రయిస్తున్నట్లు విచారణలో అంగీకరించారు. వారి వద్ద నుండి సుమారు రూ.27,500/- విలువైన 11 ఈ-సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకొని, నిందితులను అరెస్ట్ చేసి జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, అనంతరం వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కరుణాకర్ గారు తెలిపారు.

ప్రజలకు విజ్ఞప్తి:

ప్రభుత్వం నిషేధించిన ఈ-సిగరెట్ల కొనుగోలు, విక్రయం, నిల్వ లేదా రవాణా చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100 ద్వారా సమాచారం అందించాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ. కరుణాకర్ గారు కోరారు.

# చిన్న కొత్తపల్లిప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**-పాఠశాల అప్ గ్రేడ్ పై తల్లిదండ్రుల సంతోషం**
**- టిడిపి ఇన్చార్జ్ చమర్తికి,ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 18:**

ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల ను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తనిఖీ చేశారు. శనివారం ఉదయం ఆయన పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ గ్రామంలో నీ ప్రాథమికోన్నత పాఠశాల ను హేతుబద్దీకరణ లో భాగంగా గత ఏడాది ప్రాథమిక పాఠశాలగా మార్చారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. తమ పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే కష్టమని ఇక్కడనే చదువుకునేలా అవకాశం కల్పించాలని కోరారు దీంతో గత ఏడాది డీఈవో శంషుద్దీన్ ఆర్డీవో మరికొందరు అధికారులుపాఠశాలను పరిశీలించి తల్లిదండ్రులతో చర్చించి పాఠశాలను ఇక్కడే యధాతథంగా ఉంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక టిడిపి నాయకుడు బొబ్బిలి రాయుడు స్థానిక టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీరిద్దరి సహకారంతో తిరిగి ఈఏడాది పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పు చేస్తూ అనుమతులు ఇచ్చారు దీంతో పాఠశాల తల్లిదండ్రులు సంతోషముతో కొద్దిరోజుల క్రితం పాఠశాల ఆవరణములో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలను శనివారం ఉదయం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పరిశీలించి తల్లిదండ్రులతో పిల్లలతో ఉపాధ్యాయులతో ఈ మాట్లాడారు ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసేదారి సక్రమంగా లేదని రోడ్డును వేయాలని ఆయన దృష్టికి మహిళలు తీసుకొచ్చారు. పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చామని అందుకు తగిన విధంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వారికి తెలియజేశారు.

అంతకుముందుగా ఈ ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు అంగన్వాడీ కార్యకర్తతో పిల్లల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల మరుగుదొడ్లు సక్రంగా లేకపోవడంతో వాటికి మరమ్మతులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, తమ్మిశెట్టి అయ్యవారయ్య, శ్రీనివాసులు, విద్యార్థులు తల్లిదండ్రులుపాఠశాలఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తేనేటి విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**, లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 18**

లక్కిరెడ్డిపల్లి మండలం జాంద్రపల్లె గ్రామానికి చెందిన తన వీరాభిమాని, టీడీపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ ఎల్ఐసీ ఏజెంట్ మచ్చా అంకన్న ఆహ్వానం మేరకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అంకన్న ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రి కి మచ్చా అంకన్నతో పాటు స్థానిక నాయకులు ఆప్యాయంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం అక్కడకు విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మంత్రి ఆత్మీయంగా ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్మోహన్ టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతులు, పేదల ప్రభుత్వం

**- 322మంది రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలుఅందజేశాం.**
**- కోవూరు పోతిరెడ్డి పాలెం లో పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



నెల్లూరు, జులై 18, జన సముద్రం జిల్లా ప్రతినిధి.
కూటమి ప్రభుత్వం రైతులు పేదల ప్రభుత్వమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు పోతిరెడ్డిపాలెం పంచాయతీలో విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ల్యాండ్ యాక్ట్ టైటిల్ రద్దు చేస్తామని హామీఇచ్చిన చంద్రబాబు హామీని నిలబెట్టుకున్నారన్నారు. అందులో భాగంగా ఇబ్బంది పడుతున్న రైతుల ప్రతి ఒక్కరికి పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కోవూరులో 322 మంది రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన రెండు ప్రధాన హామీలలో ఇనాం భూముల సమస్య ఒకటని, దానిని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. మరో ప్రధాన హామీ అయిన షుగర్ ఫ్యాక్టరీ సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.
అలాగే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో నాయకులంతా ఐక్యంగా పనిచేస్తే గ్రామాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త మృతదేహానికి నివాళులు



జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 18
విజయపురిసౌత్: మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో టీడీపీ కార్యకర్త ఆలేటి రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ ఆలేటి రమేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.మృతుడి కుటంబానికి టీడీపీ నేతలు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆలేటి రమేష్ మృతి చెందడం బాధాకరం అన్నారు.మృతుడి కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుండెబోయిన శ్రీను,తేలూరిశ్రీనివాసరెడ్డి,జబ్బార్,ప్రశాంత్,రాంబాబు,లు ర్దు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు.



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జులై 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే గోనుగుంట్ల వెంకట శివ సీత రామ ఆంజనేయులు శనివారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు ప్రదక్షిణలు చేసి స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

# పరిశుభ్రతే ప్రాధాన్యత: ఎమ్మెల్యే మద్దిపాటి.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
జులై 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శనివారం ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన 'స్వచ్ఛందర స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..**
.ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. "ఇల్లు, గ్రామం పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే మనం ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపగలం" అని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించి, చెత్త సేకరణ రిక్షాల్లో వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులతో కలిసి ఆయన 'స్వచ్ఛ ఆంధ్ర' ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ భాస్కర్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, జి.కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, నల్లజర్ల మండల ఐటీడీపీ అధ్యక్షులు నాగ రఘు, మండల యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ , ఘంటా నరసయ్య, రేగంటి వెంకటేశ్వర రావు, ఎంపీడీవో ప్రకాష్, పలువురు అధికారులు, గ్రామ నాయకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి
## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



నరసాపురం జులై 18 జనసముద్రం
నరసాపురం మండలంలోని సారవ, చిట్టవరం, రుస్తుంబాద, కంసాలిబేతపూడి గ్రామాలకు చెందిన లబ్ధిదారులు అనారోగ్య చికిత్స కోసం చేసిన వైద్య ఖర్చులకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2,70,500 విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

# కుల వివక్ష లేని సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలి : వ్య.కా.స



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జులై 18:
కుల వివక్ష లేని సామాజిక న్యాయం కోసం యువత ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షుడు
కోనేటి నర్సయ్య పిలుపు. ఒంటిమిట్ట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీసమావేశంశనివారంఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నర్సయ్య మాట్లాడుతూ
కులాంతర వివాహాల బారిన పడిన యువతను తుద ముట్టిస్తున్న ఘటనలు అనేకం చూస్తూ ఉన్నామని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నుంచి నేటి కమ్యూనిస్టుల వరకు కులాంతర వివాహాలను ప్రోత్సహించారని తెలిపారు.
అంతిమయాత్రలోనూ దళితులకు అవహేళనే ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల స్మశానాలను పెత్తందారుల ఆక్రమణలో ఉన్నాయని చెప్పారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డ్రగ్స్ కేసులో దొరికాడని, అటువంటివారిని వదిలేశారని పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం దళితులు తప్పు చేస్తే శిక్ష, పెత్తందారులు చేస్తే సత్కారమా అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం హాజరు కాదని, సుప్రీంకోర్టు జడ్జిపై ఓ మత దురహంకార న్యాయవాది బూటు విసిరేసే ధైర్యం మనుధర్మ శాస్త్రం నుంచే వచ్చిందని తెలిపారు. ఉద్యమాలతో పాటు సామాజిక ఉద్యమాలు చేపట్టడంలో భాగంగా కుల వివక్ష లేని సమాజం కోసం సామాజిక శంఖారావం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్న ప్రకృతి వనరుల దోపిడీ కొనసాగుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్మాదం పెరగడానికి కూటమి సర్కార్ దోహదం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం కులాల పేరిట కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా కుల వివక్షను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. కూటమి సర్కార్ దళితవాడలలో పాఠశాలలను రద్దు చేస్తుందని తెలిపారు.
దళిత క్రైస్తవులకు రిజర్వేషన్స్ పై సుప్రీంకోర్టు తీర్పు చర్చనీయాంశంగా ఉందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను రాష్ట్రపతి సవరించి ఇవ్వాలని కోరారు. 1956లో సిక్కు దళితులు పోరాడి రిజర్వేషన్స్ సాధించుకుననుంచి 26 వరకు అధ్యయన యాత్రలు. 27 నుంచి 30 వరకు సచివాలయాల్లో వినతి పత్రాల అందజేత. ఆగస్టు 3,4 మండల కార్యాలయాల వద్ద ధర్నాలు. 15న సమైక్యత దినోత్సవం నిర్వహణ. 16 నుంచి 21 వరకు ప్రచార యాత్రలు. ఈనెల 27 నుండి 30 వరకు సచివాలయంలో అర్జీలు ఇవ్వాలి ఆగస్టు 4వ తేదీ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలి ఆగస్టు 15 జాతీయ సమైక్యత దినోత్సవం జరపాలి అన్నారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రాము పుల్లయ్య వెంకటేష్ కొండయ్య సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకూ విస్తరించిన నారాయణ నేత్ర జ్యోతి

**- బడి పిల్లల కోసం నారాయణ నేత్ర జ్యోతి ఉచితంగా కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ.**
**- ప్రభుత్వ పాఠశాలల పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రారంభమైన ఉచిత కంటి వైద్య సేవలు.**
**- 5 సంవత్సరాలు దాటిన పిల్లలందరికీ కంటి పరీక్షలు తప్పనిసరి**
**- ప్రొఫెసర్ డాక్టర్ సుధా.**





నెల్లూరు, జులై 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
పేదల చెంతకే కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న మహోన్నత ఉద్దేశంతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించిన నారాయణ నేత్ర జ్యోతి,నారాయణ దంత సురక్ష ఉచిత వైద్య సేవలు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలకూ విస్తరించాయి.
శనివారం వి.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ప్రత్యేక ఉచిత కంటి ,దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా కమీషనర్ నందన్ పాల్గొని మీడియాతో మాట్లాడారు.
నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో మంత్రి పొంగూరు నారాయణ
దాతృత్వంతో నారాయణ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ నిర్వహిస్తున్న నారాయణ నేత్ర జ్యోతి,నారాయణ దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఇప్పటికే వేలాది మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. ముఖ్యంగా టీనేజ్ వయస్సులో ఉండే ప్రభుత్వ, మున్సిపల్ స్కూల్ పిల్లలకు షార్ట్ సైట్, లాంగ్ సైట్ వంటి కంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పిల్లలు వాటిని సరైన సమయంలో గుర్తించలేకపోవడం వల్లే సమస్య తీవ్రమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ పరీక్షించిన ఒక పాపకు గత ఏడాదిన్నరగా బోర్డు కనిపించకపోయినా ఇంట్లో నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య పెద్దదైందని ఉదాహరిస్తూ, తక్కువ ఖర్చుతో సకాలంలో నివారించదగిన సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని పిలుపునిచ్చారు. ఈ స్కూల్ క్యాంప్ కార్యక్రమం ద్వారా విద్యార్థులందరికీ ఉచితంగా పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఒకటి రెండు రోజుల్లోనే అద్దాలు పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొందించారని కమీషనర్ తెలిపారు.అనంతరం నారాయణ హాస్పిటల్ కంటి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సుధా మాట్లాడుతూ ఉచిత వైద్య ఉద్యమం లో అధునాతన మొబైల్ వ్యాన్ సాయంతో ఇప్పటివరకు 10,000 మందికి కంప్యూటరైజ్డ్ కంటి పరీక్షలు పూర్తి చేసి అవసరమైన వాళ్లకి ఉచితంగా అద్దాలు అందించామని చెప్పారు. ముఖ్యంగా 9 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లల్లో ఉండే కంటి చూపు లోపాలను సకాలంలో గుర్తించి అద్దాలు ఇవ్వకపోతే, భవిష్యత్తులో అద్దాలు పెట్టుకున్నా చూపు రాని యాంబ్లయోపియా లేదా బద్ధకపు కన్ను వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని సరిపెట్టుకోకుండా 5 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ ప్రతి ఏటా రెగ్యులర్ చెకప్స్ చేయించాలని, సమస్య ఉన్నవారికి 20 ఏళ్ల వయస్సు వరకు కంటి పవర్ మారే అవకాశం ఉన్నందున ప్రతి 6 నెలలకొకసారి పరీక్షించి, ఆపై లాసిక్ సర్జరీ ద్వారా శాశ్వత పరిష్కారం పొందవచ్చన్నారు. పిల్లలు తరచుగా కళ్లు నలుపుకోవడం, టీవీని దగ్గరగా చూడటం, తలనొప్పి అనడం, కళ్లు చిన్నవి చేసి చూడటం లేదా పుస్తకాలను దగ్గరగా పెట్టి చదవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌కు చూపించాలని, ఇతరులు ఏమనుకుంటారోననే సంకోచం లేకుండా పిల్లలు అద్దాలు ధరించేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు షఫీ,వీఆర్సీ ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు,కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి ,44వ డివిజన్ ఇంచార్జి దర్శి హరికృష్ణ, డివిజన్ ప్రెసిడెంట్ గుడి ఏడుకొండలు,ఆదిత్య సాయి,మహేష్,స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# 32 సంవత్సరాల తరువాత, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ల మీట్
## ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి






నెల్లూరు, జులై 18, జన సముద్రం జిల్లా ప్రతినిధి
ఈ కార్యక్రమంలో తన సహ విద్యార్థులు వేణుగోపాల్ రెడ్డి, ఐఏఎస్ , ప్రభాకర్ రెడ్డి, ఐఏఎస్ , విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్, రెక్టర్, రిజిస్ట్రార్, మాథమెటిక్స్ విభాగం నాటి ప్రొఫెసర్లు మరియు నేటి ప్రొఫెసర్లు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ32 సంవత్సరాల తాను చదువుకున్న విశ్వవిద్యాలయానికి రావడం, తన గురువులను, సహ విద్యార్థులను మళ్లీ కలుసుకోవడం ఎంతో, ఆనందంగా ఉందన్నారు.
శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో చదివే అవకాశం రావడం తన జీవితంలో ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. విద్యార్థి దశలో విద్యతో పాటు బాధ్యతాయుతంగా అనేక కార్యక్రమాలు నిర్వహించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.
తన జీవితంలో ఈ స్థాయికి ఎదగడంలో విశ్వవిద్యాలయం, ముఖ్యంగా తమకు విద్యాబోధన చేసిన గురువుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. గురువు పట్ల గౌరవానికి కాలపరిమితి ఉండదు. 32 సంవత్సరాలు గడిచినా, మా గురువుల పట్ల ఉన్న గౌరవం ఏమాత్రం తగ్గదు. అని అన్నారు.ఈ రోజు తమ గురువులను ప్రత్యక్షంగా కలిసి, వారిని సత్కరించే అవకాశం రావడం జీవితంలోమరపురాని అనుభూతిగా అభివర్ణించారు. విద్య అనేది కేవలం ఉద్యోగాన్ని మాత్రమే ఇవ్వదని, వ్యక్తిత్వాన్ని నిర్మించి సమాజంలో గౌరవాన్ని సంపాదించే శక్తిని ఇస్తుందని తెలిపారు. గణితం తార్కిక ఆలోచన, సమస్యలను విశ్లేషించే నైపుణ్యం, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని, అందుకే ఈ విభాగం నుంచి అనేక మంది ఐఏఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, ఉన్నత స్థాయి నిపుణులు దేశానికి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.
అనంతరం తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులను సత్కరించి, సహ విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు

# గుబ్బల మంగమ్మ అమ్మవారి జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





భీమవరం జులై 18 జనసముద్రం ప్రతినిధి
భీమవరం మండలం కట్టావారి పాలెం గొల్లవాని తిప్ప రోడ్డులోని శ్రీగుబ్బల మంగమ్మ అమ్మవారి 2వ జాతర మహోత్సవాన్ని శనివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ముందుగా అమ్మవారిని ఎమ్మెల్యే అంజిబాబు దర్శించుకునిపూజా కార్యక్రమాలను నిర్వహించారు. గుబ్బల మంగమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా మేళ తాళాలతో డప్పుల వాయిద్యాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. 19న అమ్మవారికి నైవేద్యాలు, 22వ తేదీన అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటి సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 23న ఎమ్మెస్సార్ లో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్

**నెల్లూరు, జులై 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో ఈ నెల 23న మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కాలేజీ కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్ డిసి ) సహకారంతో ఈనెల 23వ తేదీ (గురువారం) భారీ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 30కి పైగా ప్రముఖ జాతీయ,అంతర్జాతీయకంపెనీలుపాల్గొంటున్నాయని , సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, మార్కెటింగ్ తదితర విభాగాల్లో 2,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రాయల్



ఎన్‌ఫీల్డ్, విష్ణు కార్స్, ముత్తూట్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, వోల్టాస్, బ్లూ స్టార్, కియా మోటార్స్, అపోలో ఫార్మసీ, బ్లింకిట్, బార్బెక్యూ నేషన్, డిక్సన్ టెక్నాలజీస్, హావెల్స్, డి-మార్ట్, ఎయిర్‌టెల్, రైటర్ బిజినెస్ సర్వీసెస్, టాటా స్ట్రైవ్, ర్యాండ్‌స్టాడ్, ఫస్ట్‌సోర్స్ తదితర ప్రముఖ సంస్థలు నియామకాలు చేపట్టనున్నాయని తెలిపారు.

కావలి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ, ఇతర అర్హతలు కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. క్యాంపస్ డ్రైవ్ లో పాల్గొనదలిచిన అభ్యర్థులు ముందస్తుగా పేర్లు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని, అలాగే ఇంటర్వ్యూకు హాజరయ్యే సమయంలో రెజ్యూమ్, ఆధార్ కార్డు, ఇతర విద్యార్హతల సర్టిఫికెట్లతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం 78936 79141, 79895 26149, 90006 60259, 92474 21363 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# కొయ్యూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ 19వ వర్ధంతి నిర్వహణ

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 18**

అల్లూరి జిల్లా కొయ్యూరు చింతపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు, దివంగత శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ 19వ వర్ధంతి సందర్భంగా కొయ్యూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,**

ఎం.వి.వి. సత్యనారాయణప్రజా సంక్షేమమే ధ్యేయంగా, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, చింతపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దివంగత ఎం.వి.వి.



సత్యనారాయణ కుమారుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ శ్రీ ఎం.వి.వి. ప్రసాద్, కొయ్యూరు మండలం మాజీ జెడ్పీటీసీ శ్రీ గాడి శ్రీరామమూర్తి, తెలుగుదేశం పార్టీ కొయ్యూరు మండల అధ్యక్షులు శ్రీ కాకూరి చంద్రరావు, మాజీ మండల అధ్యక్షులు శ్రీ ఖాన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీ దుశ్చరి చిట్టిబాబు, కొయ్యూరు మాజీ సర్పంచ్, రాజేంద్రపాలెం మాజీ సర్పంచ్, మండల, గ్రామస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి, దివంగత నాయకుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆయనకు అందించే గొప్ప నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమం చివరలో ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ఘనంగా నివాళులు అర్పించారు.

# జల్జీవన్ పథకం ద్వారా ఇంటింటికి కులాయి కలెక్షన్ :మంత్రి మండిపల్లి





**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ జూలై 18**

జల్ జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య తీరుస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మంటపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం కోనంపేట జాంద్రపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి ప్రజా సమస్యలపై ఆరాధించారు ప్రతి సమస్య తక్షణమే పరిష్కరిస్తామని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు రానున్న ఎన్నికల్లో మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించాలని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు అంతే కాకుండా సర్ కార్యక్రమం ఓటర్ జాబితా నిర్లక్ష్యం లేకుండా అన్ని సరిచూసుకోవాలన్నారు

వార్డు నుంచి గ్రామపంచాయతీ వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పని చేస్తే పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు 175 నియోజకవర్గాలలో జల్జీవన్ మొట్టమొదటి సారిగా రాయచోటి నియోజకవర్గానికి మంజూరు చేయడం శుభపరిణామం అన్నారు ఇప్పటికే మారుమూల ప్రాంతం సైతం కోట్ల రూపాయలు హెచ్చించి తారు రోడ్లు సిమెంట్ రోడ్లు త్రాగునీటి సమస్య అన్ని తక్షణమే పరిష్కరిస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి హరి ప్రసాద్ మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫినాయక్ క్లస్టర్ ఇంచార్జి శంకరపు జయరాం డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి దినపాడు చెరువు ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె సింగల్ బెండు అధ్యక్షుడు లక్ష్మీరాజు మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ యాగంటి సుధీర్ కుమార్కావలి ఆంజనేయులు టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రామ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా జనసముద్రం న్యూస్,ప్రతినిధి**
**గట్టు లక్ష్మి నరసయ్య జూలై,18 (రాయికల్)**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల తుంగురు గ్రామంలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రోగ్రామ్ సరళిని పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ**

ప్రతి ఒక్కరు వారి ఓటు ఉండేలా శ్రద్ధ వహించాలి..

బీర్పూర్ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు గ్రామాల్లో సార్ కార్యక్రమం పై అవగాహన చేపట్టాలి. గ్రామాల్లో ఇంటింటి కి గణన పత్రాలు పంపిణీ చేయటం జరిగింది.

వివరాలు నమోదుకు గ్రామ నాయకులు చొరవ తీసుకోవాలి . అర్హులైన ప్రతి కుటుంబం సర్వేలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలీ.

100శాతం పూర్తి అయ్యే విదంగా చూడాలి. నాన్ లోకల్ ఓటర్ లను వీక్ ఎండ్ సందర్భంగా త్వరగా నమోదు చేసుకొనే విదంగా కృషి చేయాలి.



నిర్దేశిత గడువు ముందే పూర్తి చేయడానికి బి ఎల్ ఏ,బి ఎల్ ఓ లు కార్యాచరణ చేపట్టాలి అని అన్నారు.

2002 లో బీర్పూర్ గత నియోజకవర్గం బుగ్గారం



గా ఉండేది ఇప్పుడు జగిత్యాల నియోజకవర్గం గా మారింది విషయాన్ని గ్రహించాలి అని తెలిపారు

ప్రజలు నిర్లక్షంచేయవద్దు..

ఓటు అనేది ప్రజాస్వామ్యం లో ఒక ఆయుధం అని,మన హక్కు అని అన్నారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్, పాక్స్ చైర్మెన్ నవీన్ రావు,మండల అధ్యక్షులు నారపాక రమేష్,గ్రామ మండల నాయకులు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# తెలుగుదేశం పార్టీ కార్యకర్త బిడ్డను ఆశీర్వదించిన మంత్రి మండిపల్లి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ 18**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం చింతకుంట పల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సయ్యద్ రిజ్వాన్ , సయ్యద్ తౌసేఫ్ దంపతులు ఇటీవల కాలంలో మగ బిడ్డకు జన్మించారు.

లక్కిరెడ్డిపల్లి మండలం లో పర్యటిస్తున్న రాష్ట్ర యువజన, క్రీడా, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి సహచరులు సమాచారం అందించడంతో నేరుగా చింతకుంట పల్లెలోని వారి ఇంటికి వెళ్లి బిడ్డను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండల తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ టిడిపి నాయకులు



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన వరి నాట్లు పొలాల్లో సందడి



**మొగల్తూరు జులై 18 జనసముద్రం**

మొగల్తూరు మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వరి నాట్లు జోరుగా ప్రారంభమయ్యాయి. వర్షాకాలం ప్రారంభ దశ నుంచి ఆశించినంత వర్షపాతం లేకపోయినా సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతులు పొలాల్లో నాట్ల పనులను వేగవంతం చేశారు. మహిళా కూలీలు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో నాట్ల పనుల్లో పాల్గొంటూ పొలాల్లో సందడి కనిపిస్తోంది. ఈ ఏడాది అనుకూల వాతావరణ పరిస్థితులు కొనసాగితే వరి దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎరువులు, కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మొగల్తూరు ప్రాంతంలో వరి ప్రధాన పంటగా సాగు చేయబడుతోంది.

# పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు..
# నిర్వహించిన మంత్రి మండిపల్లి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 18**

లక్కిరెడ్డిపల్లె మండలం కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణలి ఆహ్వానం మేరకు లక్కిరెడ్డిపల్లె పర్యటనలో భాగంగా కోనంపేటలోని పురాతన శ్రీ పరమేశ్వర స్వామి ఆలయాన్నిలి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలనిలి, రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మదన్మోహన్‌లి, దప్పేపల్లె సర్పంచ్ కేశవయ్య, కరెంట్ కాంట్రాక్టర్ యోగాంజనేయరెడ్డి, వెంకటనారాయణ, మచ్చా అంకన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొని మంత్రి గారికి ఘన స్వాగతం పలికారు.

# ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా**
**ప్రతి నిధి జూలై 18, 2026:**

భీమారం మండలంలోని ఖాజిపల్లి గ్రామపంచాయతీ లో గల ప్రాథమిక పాఠశాల కు గ్రామానికి చెందిన జాగటి నాగరాజు తన సొంత డబ్బుతో పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం కెన్ స్టార్ వాటర్ ఫిల్టర్ పాఠశాలకు అందజేశారు, పాఠశాల విద్యార్థుల కోసం వాటర్ ఫిల్టర్ అందజేసినజాగటినాగరాజును పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రు లు శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండా శ్యామల - చంద్రశేఖర్ పాల్గొన్నారు

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www. janasamudram.com
www. epaper.janasamudram.com
youtube / janasamudram.com

# జనసముద్రం న్యూస్ విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..




జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram